



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 93 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-







## సుపరిపాలన దినోత్సవానికి

# అటల్ జీ జీవితం ప్రతీక

**అటల్ జీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి నిర్మాణానికి అటల్ జీ స్ఫూర్తి మార్గదర్శకం - ప్రజాసేవలో నిజాయితీ, దూరదృష్టికి పిలుపు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని సుపరిపాలన దినోత్సవంగా పాటించడం ఆయన జీవిత విలువలకు తగిన గౌరవమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అటల్ జీ 101వ జయంతి సందర్భంగా అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ జీ విగ్రహాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అటల్ జీ జీవితం సుపరిపాలనకు, ప్రజాసేవకు ఒక జీవంత మార్గ దర్శకమని పేర్కొన్నారు. నిజాయితీ, వినయం, దూరదృష్టి వంటి విలువలను ఆచరణలో చూపిన నాయకుడు

మిగతా .. 2లో..

# క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ




**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

### డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

# ఆస్తుల విలువ రూ.250 కోట్లు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏసీబీ వలకు చిక్కిన రవాణా శాఖ తిమింగలం మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, హైదరాబాద్ నగరంలోని బోయినపల్లిలో నివాసం ఉంటున్న ఎం.కిషన్ నాయక్ .అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయన ఇంటితో పాటు, నిజామాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో ఉన్న తన బంధుమిత్రుల ఇళ్లతో కలిపి 12 చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.అతనికి నారాయణఖేడ్ ప్రాంతంలో 31 ఎకరాలు, నిజామాబాద్ ప్రాంతంలో 10 ఎకరాలు, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న లహరి ఇంటర్నేషనల్ హెూటల్లో 50% వాటా, రాయల్ ఓక్ ఫర్నిచర్ షాపుకు లీజుకు ఇచ్చిన 3000 గజాల వాణిజ్య స్థలం, కిలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాలో రూ.1.37 కోట్ల నగదు, అశోక్ టౌన్ షిప్‌లో రెండు ఫ్లాట్లు, 4000 గజాల స్థలంలో పాలి హౌస్ ఉన్నట్లు గుర్తించామని ఏసీబీ డీజీ చారుసిన్హా తెలిపారు. కిషన్ నాయక్ బంధువుల ఇంట్లో దొరికిన ఆస్తి పత్రాలన్నీ స్వాధీనం చేసుకుని, ఆయన ఆస్తులు రూ.250 కోట్లు ఉంటాయని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు..

**శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు**

**అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద ఎస్ఎస్‌డీ టోకెన్ల కోసం వేచి ఉన్న భక్తులు**



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడు తోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్లలోని భక్తులకు తాగునీరు, పాలు, టీ, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకులు నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్‌ల పరిస్థితిని ఎప్పటికప్పుడు తితిదే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లన్నీ నిండిపోవడంతో యాత్రికుల వసతి సముదాయంలో ఉంటూ శుక్రవారం ఉదయం సర్వదర్శనం క్యూలైన్‌లోకి రావాలని భక్తులకు తితిదే విజ్ఞప్తి చేసింది. బుధవారం శ్రీవారిని 73,524 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.88 కోట్లు హుండీ కానుకలు లభించాయి. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు యాత్రికుల వసతి సముదాయాలు, శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాధారణ షెడ్లలో సేద తీరుతున్నారు. మరికొన్ని రోజులు ఈ రద్దీ కొనసాగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

అలిపిరిలో టోకెన్ల కోసం..

అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద సర్వ దర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల కోసం రద్దీ నెలకొంది. కోటా పూర్తికావడంతో అధిక సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం ఒక్క సారిగా ఎగబడటంతో విధుల్లో ఉన్న పోలీసు, తితిదే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితి అదుపు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. టోకెన్ల కోటా పూర్తయిందని తితిదే సిబ్బంది ప్రకటించడంతో.. భక్తులు తిరుమలకు పయనమయ్యారు. మరో వైపు తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాల్లో

మిగతా .. 2లో..

### కంబోడియా సైబర్ ముఠా

# గుట్టు రట్టు చేసిన ఏపీ సీఐడీ

**పశ్చిమ బెంగాల్ లో అంతర్జాతీయ నేరస్తుడి అరెస్ట్**

**విశాఖ, బెంగాల్, ఒడిశా కేంద్రంగా సిమ్ బాక్స్ కేంద్రాలు**

**1400 సిమ్ కార్డుల స్వాధీనం**




**విశ్వం వాయిస్ న్యూస్ :** కంబోడియా దేశం నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. ఏపీలోని విశాఖపట్నంతో పాటు బెంగాల్, ఒడిశా కేంద్రంగా నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన నేరస్తుడిని పశ్చిమ బెంగాల్ లో అరెస్టు చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు సీఐడీ అధికారులు వెల్లడించారు. నిందితుడి దగ్గరి నుంచి 1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, బెంగాల్, ఒడిశాలలో సిమ్ బాక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

# ఒడిశాలో ఎన్‌కౌంటర్...

## మృతుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత



**బ్రహ్మపుర నగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది.

**గణేశ్ నేపథ్యం ఇదీ..**

పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణేష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో

మిగతా .. 2లో..

# సిడ్నీ ఉగ్రదాడి ఘటన..

## 'రియల్ హీరో'కు సాహస పురస్కారం..



**విశ్వం వాయిస్ న్యూస్ :** సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉగ్ర కాల్పుల ఘటనలో అహ్మద్ అల్ అహ్మద్ అనే వ్యక్తి ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన విషయం తెలిసిందే. ఈ 'రియల్ హీరో' ధైర్యసాహసాలకు గాను ఆయనను సాహస పురస్కారంతో సత్కరించాలని ఆస్ట్రేలియాప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది. క్రిస్మస్ సందర్భంగా సిడ్నీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్

మిగతా .. 2లో..

### సంతాలి భాషలో

# భారత రాజ్యాంగం విడుదల

**- రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం - ఓల్ చికీ లిపిలో రాజ్యాంగ ప్రతుల ఆవిష్కరణ**

**- సంతాలి ప్రజలకు గర్వకారణమన్న రాష్ట్రపతి**



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాలి భాషలో భారత రాజ్యాంగాన్ని విడుదల చేశారు. ఓల్ చికీ లిపిలో ముద్రితమైన ఈ రాజ్యాంగ ప్రతిని ఆవిష్కరించడం సంతాలి ప్రజలందరికీ గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇప్పుడు సంతాలి భాషలో అందుబాటులోకి రావడం ఎంతో ఆనందకరమని అన్నారు. తమ స్వభాషలో రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకునే అవకాశం సంతాలి ప్రజలకు కలుగుతుందని, ఇది ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరుస్తుందని తెలిపారు. సంతాలి భాషలో, ఓల్ చికీ లిపిలో రాజ్యాంగం విడుదల కావడం ద్వారా సంతాలి ప్రజల్లో చట్టస్పృహ, హక్కులపై అవగాహన మరింత పెరుగుతుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ వైవిధ్యాన్ని గౌరవిస్తూ, ప్రతి భాషకు సమాన గౌరవం ఇవ్వడమే భారత రాజ్యాంగ ఆత్మ అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొనగా, సంతాలి భాషాభిమానులు ఈ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు.

(మొదటిపేజీ తరువాయి)

## సుపరిపాలన దినోత్సవానికి

# అటల్ జీ జీవితం ప్రతీక







అటల్ బిహారీ వాజ్‌పేయి అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అటల్ జీ స్ఫూర్తి ఎప్పటికీ దారిదీపమని ముఖ్యమంత్రి తెలిపారు. వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ జీ విగ్రహం సుపరిపాలన, ప్రజాహిత పాలనకు శాశ్వత ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అటల్ జీ జీవితం, ఆయన బోధనలు ప్రజాసేవలో నిబద్ధత, కరుణ, దూరదృష్టితో పని చేయాలని ప్రతి ఒక్కరికీ సందేశం ఇస్తాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి అంకితంగా పనిచేయడమే అటల్ జీకి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

15 అడుగుల అటల్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

తుళ్లూరు మండలం వెంకటపాలెంలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ గురువారం జరిగింది. ఈ ప్రదేశాన్ని అటల్ బిహారీ వాజ్ పేయి స్మృతి వనంగా తీర్చిదిద్దనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ జరిగింది. అటల్ బిహారీ వాజ్ పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్ ను ఆవిష్కరించారు.

**కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి**

శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి అన్ని రంగాల్లో నాకు ప్రేరణ అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పోఖ్రాన్ అణ్వాయుధ పరీక్షలు చేశారని, అమెరికా ఆక్షలు విధించినా పట్టించుకోలేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతానని చెప్పేవారని తెలిపారు. సమృద్ధి భారత్, నరేంద్ర మోడీ - చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్ కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాదును ఐ.టి రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను క్వాంటం వ్యాలీ కి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించుటకు ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్ర ప్రదేశ్ గా రూపాంతరం చెందాలని ఆకాక్షించారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సుజల ధార, వంబే కాలనిలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దౌత్య దృక్పథం గొప్పదన్నారు. అధికారం ఉన్నా అహంకారం లేని నాయకుడు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు ముఖ్యం, పదవులు కాదని స్పష్టం చేశారు. సమాజంలో ముందుచూపు గల వ్యక్తిగా చంద్రబాబు నాయుడును గుర్తించారని, టెలికం సంస్కరణలలో ముఖ్య మంత్రి సూచనలు స్వీకరించారని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువు అన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటు అవుతుందన్నారు. విలువలుగల రాజకీయాలు చేశారని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రిగా దేశం గొప్పదనాన్ని చాటి చెప్పారని అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. వివిధ రంగాల్లో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర బి.జె.పి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ జరిగిందన్నారు. సుపరిపాలన కేంద్రంను అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు సి.యం.రమేష్, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, ధూళిపాటి నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వర రావు ఎన్ రమేష్ నాయుడు., కృష్ణయ్య జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఒడిశాలో ఎన్‌కౌంటర్..

పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. పాక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

## సిడ్నీ ఉగ్రదాడి ఘటన..

పాల్గొన్నారు. ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ ప్రకటన చేశారు. బోండీ బీచ్‌లో హనుక్కా వేడుకల్లో యూదులకు వ్యతిరేకంగా జరిగిన ఉగ్ర దాడి తరువాత జరుపుకొంటున్న ఈ క్రిస్మస్ చాలా భిన్నమైందన్నారు. దాడి సమయంలో ప్రజలను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టినవారిని గుర్తు చేసుకున్నారు. వారికి గౌరవ పురస్కారాలు అందించే ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. న్యూ సౌత్ వేల్స్ నేత క్రిస్‌మిన్స్ మాట్లాడుతూ.. యూదులకు ఆస్ట్రేలియన్లు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కష్టకాలం నుంచి బయటపడేందుకు వారికి సాయం చేస్తామన్నారు. ఇక, ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో తుపాకీ చట్టాలను కఠినతరం చేశారు. న్యూసౌత్ వేల్స్ రాష్ట్ర శాసనసభలో దీనికి ఆమోదం లభించింది. ఓ వ్యక్తి పేరు మీద నాలుగు తుపాకులు మాత్రమే ఉండేలా నిబంధనలను సడలించింది. అత్యంత ప్రమాదకరమైన ఆయుధాల వర్గీకరణను చేపట్టాలని నిర్ణయించింది. తుపాకీ లైసెన్స్‌ల కాలపరిమితిని రెండేళ్లకు తగ్గించింది. తిరస్కరణకు గురైన లైసెన్స్‌లపై సమీక్షలు నిలిపివేసింది. దీంతోపాటు ఉగ్రవాదాన్ని ప్రేరేపించేలా ఉండే గుర్తులను బహిరంగంగా ప్రదర్శించడాన్ని నిషేధించింది.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు..

తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీకి కొంత సమయం పడుతోంది. అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరడంతో రద్దీని నియంత్రిస్తున్నారు.

# మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదం..

## కాగజ్‌నగర్‌కు చెందిన నలుగురి మృతి



**సిర్పూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమురం భీం ఆసిఫా బాద్ జిల్లాకు చెందిన నలుగురు మహిళలు మృతిచెందారు. దేవాడ-సోండో సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్ నగర్ పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీకి చెందిన జాకీర్ కుటుంబం వైద్యం కోసం నాగ్‌పూర్‌లోని ఆస్పత్రికి వెళ్లారు. వారితో పాటు బంధువులు కూడా ఉన్నారు. బుధవారం అర్ధరాత్రి దాటాక తిరుగు ప్రయాణంలో వీరు వస్తున్న కారు అదుపుతప్పి వంతెన పైనుంచి పడింది. దీంతో జాకీర్ భార్య సల్మా బేగం, కుమార్తె శబ్రీమ్‌తో పాటు బంధువులు ఆఫ్జా బేగం, సహారా మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చంద్రపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## క్రీడల్లో బంధుప్రీతి ఆనాడే అంతమైంది : ప్రధాని మోదీ

**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడాకారుల ఎంపికలో బంధుప్రీతి 2014లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో దిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తోందని చెప్పారు. "2014కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవి. ఈ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైంది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయి. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు" అని మోదీ తెలిపారు. 2014కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3వేల కోట్లు కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. "దేశంలో ఉన్న ప్రతి అథ్లెట్‌కు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. మీరు కేవలం మీ విజయం కోసం మాత్రమే ఆడటం లేదు. దేశం కోసం ఆడుతున్నారు. త్రివర్ణ పతాక గౌరవం కోసం ఆడుతున్నారన్న విషయం మర్చిపోవద్దు" అని దిశానిర్దేశం చేశారు. తమ పిల్లలు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని, క్రీడా రంగంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. అది వారిని శారీరకంగా, మానసికంగానూ ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తుందన్నారు. 2030లో కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యమిస్తోందని, 2036లో ఒలింపిక్స్ క్రీడలకు కూడా వేదికగా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ తెలిపారు.

## బంగ్లాదేశ్ కోసం నా దగ్గర కొత్తప్లాన్

### తారిక్ రహమాన్ తొలి ప్రసంగం

**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. హింస, నిరసనలతో అస్థిరంగా మారిన ఆ దేశానికి 17 ఏళ్ల తర్వాత తిరిగొచ్చిన బీఎన్‌పీ నేత తారిక్ రహమాన్ పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మెరుగైన బంగ్లాదేశ్‌ను నిర్మించేందుకు తనవద్ద ప్లాన్ ఉందని వెల్లడించారు. కలిసికట్టుగా దానిని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన తల్లి, మాజీ ప్రధాని ఖలీదా జియా అనారోగ్యం గురించి ప్రస్తావించారు. "1971లో ఒకసారి.. మళ్లీ 2024 జులైలో మరోసారి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. మెరుగైన బంగ్లాదేశ్ నిర్మించేందుకు, శాంతిని తీసుకొచ్చేందుకు బీఎన్‌పీ అవిశ్రాంతంగా పనిచేస్తుంది. ఈ ప్రయాణంలో అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తాం. ఉస్మాన్ హాదీ (ఇటీవల హత్యకు గురైన విద్యార్థి నాయకుడు) ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నాడు. అతడి కల కోసం బీఎన్‌పీ పనిచేస్తుంది" అని పుర్బాచల్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. అలాగే మాజీ ప్రధాని హసీనా పాలనపై విమర్శలు గుప్పించారు. ఆమె పాలనలో ఎవరూ ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇన్నేళ్ల తర్వాత స్వదేశానికి వచ్చిన ఆయన్ను పార్టీ కార్యకర్తలు చుట్టుముట్టారు. భారీగా మద్దతుదారులు రావడంతో భద్రతా సిబ్బంది ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఢాకాలో చికిత్స పొందుతోన్న తన తల్లి ఖలీదా జియా గురించి మాట్లాడుతూ.. తన మనసంతా ఆమె వద్దే ఉందని అన్నారు. ఈ ప్రసంగం అనంతరం తన తల్లిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్లారు.

# ఎవరు ఈ శాంటా క్లాజ్..?

## ఎరుపు దుస్తులు, తెల్లటి గడ్డం వెనుక అసలు విషయం ఏంటంటే..




శాంటా క్లాజ్ ఎప్పుడూ ఎరుపు రంగు దుస్తుల్లోనే ఎందుకు కనిపిస్తాడని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? క్రిస్మస్ థీమ్ ఎప్పుడూ ఎరుపు, తెలుపు రంగులో ఎందుకు ఉంటుందో మీకు తెలుసా..? దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన కథ ఏంటో ఇక్కడ చూద్దాం.. నిజానికి, దీని వెనుక ఒకటి కాదు, అనేక ప్రసిద్ధ చారిత్రక కథలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. క్రిస్మస్ వచ్చిందంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఎరుపు రంగు దుస్తులు ధరించి తెల్లటి గడ్డంతో ఉన్న శాంటా క్లాజ్. కానీ, ఈ శాంటా క్లాజ్ ఎప్పుడూ ఎరుపు రంగు దుస్తుల్లోనే ఎందుకు కనిపిస్తాడని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? క్రిస్మస్ థీమ్ ఎప్పుడూ ఎరుపు, తెలుపు రంగులో ఎందుకు ఉంటుందో మీకు తెలుసా..? దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన కథ ఏంటో ఇక్కడ చూద్దాం.. నిజానికి, దీని వెనుక ఒకటి కాదు, అనేక ప్రసిద్ధ చారిత్రక కథలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం.

**శాంటా క్లాజ్ ఎవరు..?**

శాంటా అసలు పేరు సెయింట్ నికోలస్ అని చెబుతారు. ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం సెయింట్ నికోలస్ నాల్గవ శతాబ్దంలో టర్కీలోని మైరా ప్రాంతంలో నివసించాడు. అతను ఒక గొప్పింట్లో పుట్టిన వ్యక్తి.. కానీ, చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరం కావటంతో అతను అనాథ అయ్యాడని, అలా పెరిగిన ఆయన పేదల పట్ల ఎక్కువ ప్రేమను పెంచుకున్నాడు. పేదలకు బహుమతులు ఇవ్వడం అంటే అతనికి ఎంతో ఇష్టం. అందుకే పేదలను చూస్తే వాళ్లకు తెలియకుండా రహస్యంగా బహుమతులు ఇస్తూ ఉంటాడు. అతను ఒక బిషప్. ఎవరికీ తెలియకుండా ఎప్పుడు సాక్సులో గిఫ్టులు పెట్టి ఇవ్వడం శాంటాకు అలవాటు.

**అసలు శాంటా క్లాజ్ అనే పేరు ఎలా వచ్చింది?**

సెయింట్ నికోలస్ అనే వ్యక్తి పేరు క్రమంగా శాంటా క్లాజ్‌గా మారడం వెనుక కూడా ఆసక్తి కరమైన కథనం ఉంది.. ఒకరోజు ఒక పేద వ్యక్తిని చూసిన నికోలస్ అతని పట్ల దయతో కరిగిపోతాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉంటారు. వారికి వివాహం చేయలేక ఆ పేద తండ్రి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని తెలిసింది. పేదరికంలో ఉన్న అతనికి నికోలస్ వరుసగా సాయం చేస్తూ వస్తాడు. ఆ పేద వ్యక్తికి బంగారు నాణాలను సాక్స్ లో పెట్టి కిటికీలో నుంచి ఆయన ఇంట్లో వేసి వెళ్తాడు. అలా ఆయన చేసిన సహాయం వల్ల ఇంటి పెద్ద కుమార్తె వివాహం జరుగుతుంది. ఆ తరువాత మరో రెండుసార్లు కూడా అతని ఇంట్లో అలాగే డబ్బులు వేస్తాడు. అలా సెయింట్ నికోలస్ సాయంతో ముగ్గురు అమ్మాయిల వివాహం జరిగిపోతుంది. అయితే, చివరకు ఆ పేద వ్యక్తి ఈ సహాయం చేసేది నికోలస్ అని తెలుసుకుంటాడు. అతని ద్వారా చివరకు ఊరు ఊరంతా తెలిసిపోతుంది. సీక్రెట్ గా గిఫ్ట్ ఇచ్చేది శాంటా అని ఇప్పుడు ప్రపంచం మొత్తం నమ్ముతోంది. క్రిస్మస్ రోజున ఆయన పిల్లలకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. శాంటా క్లాజ్ ని ఫాదర్ క్రిస్మస్, ఓల్డ్ మ్యాన్ క్రిస్మస్ అని కూడా పిలుస్తారు. 1823లో క్లెమెంట్ క్లార్క్ మూర్ రాసిన ట్వాస్ ది నైట్ బిఫోర్ క్రిస్మస్ అనే కవిత శాంటాను పిల్లలకు బహుమతులు తెచ్చే ఒక సంతోషకరమైన రూపంతో, బలమైన వృద్ధుడిగా చిత్రీకరించారు. అలా ఇక్కడే శాంటా క్లాజ్ చిత్రం ఏర్పడిందని చెబుతారు.

**కోకా-కోలా రోల్:**

ఇవన్నీ కాకుండా శాంటా ఎరుపు రంగు దుస్తులను కోకా-కోలా సృష్టించిందని కూడా నమ్ముతారు. వాస్తవానికి కోకా-కోలా 1930లలో తన ప్రకటనలలో శాంటాను ఎరుపు, తెలుపు దుస్తులలో చూపించింది. ఈ రూపాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేసింది. ఈ క్రమంలోన మరో నివేదిక ప్రకారం.. దీనికి ముందు శాంటాను ఎరుపు రంగు దుస్తులలో చూపించారు. దీని అర్థం కోకా-కోలా శాంటాను సృష్టించలేదు. కానీ, ఆ కంపెనీ యాడ్ తర్వాత శాంటా ప్రజలలో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. నేడు శాంటా క్లాజ్ సినిమాలు, కార్టూన్లు, ప్రకటనలలో అంతర్భాగంగా మారింది. శాంతా క్లాజ్ మొదటిసారి 1912లో ఒక సినిమాలో కనిపించింది. ఆ తర్వాత వచ్చిన ఎల్ఫ్, ది శాంటా క్లాజ్, మిరాకిల్ ఆన్ 34త్ స్ట్రీట్ వంటి సినిమాలు శాంటాను మరింత ప్రాచుర్యం పొందేలా చేశాయి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం, 26 డిసెంబర్ 2025




www.viswamvoice.com

## సిపిఐ నేత మంగరాజు సేవలు మరువలేనివి



**ఎటపాక, విశ్వ వాయిస్ న్యూస్ :** సీపీఐ నేత కామ్రేడ్ కందుకూరి మంగరాజు సేవలు మరువలేనివని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,స్వర్గీయ అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి సందర్భముగా అయన స్థూపానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ముందుగా ఆయన స్థూపం వద్ద సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. కుటుంబ సభ్యులు ఆయన కుమారుడు కందుకూరి సుధీర్ చంద్ర, సీపీఐ బృందం నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడినా నేతని, పోలవరం నిర్వాశితుల సమస్యలపై తను చివరి వరకు పోరాడినా వ్యక్తి మంగరాజు అని, అయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టీ వారికి న్యాయం జరిగే వరకు ప్రజల కోసం నిలబడి వారి పక్షాన పోరాడేవారని, అంతే కాకుండా నిర్వాసిత సమస్యలు, పై ధర్నాలు చేపట్టి వారికి న్యాయం జరిగేలా పోరాడేవారన్నారు. అటువంటి నాయకులు మన మధ్యలేకపోవడం దురదృకరమని మండలా సీపీఐ నాయకులు అన్నారు. సిపిఐ పార్టీ కి అయన తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు , మండల కార్యదర్శి ఎలీషాల, నాగరాజు, వల్లభ నేని సత్యనారాయణ, వరదా బ్రహ్మం, కందుకూరి సూర్య నారాయణ, ముసునూరి వెంకన్న బాబు, ఏడిద సుబ్బారావు, పూస రాఘవులు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, సవలం శ్రీకాంత్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ల సత్యనారాయణకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు వర్ధంతి సందర్భంగా అమలాపురం పట్టణంలోని మెట్ల సత్యనారాయణరావు పార్క్ లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ మెట్ల విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### క్రీస్తు మార్గ అనుసరణే

## ఆయనకిచ్చే క్రిస్మస్ బహుమతి

### మండలంలో ఘనంగా క్రిస్మస్ ఆరాధనలు



అపోస్తలిక్ ప్రార్థనా మందిరం క్రిస్మస్ వేడుకలలో చిన్నారుల నృత్యాలు..






ప్రార్థనలు నిర్వహిస్తున్న విశ్వాసులు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీస్తు జన్మదినాన్ని పరిష్కరించుకుని మండలంలోని వాడవాడలా క్రిస్మస్ పర్వదిన వేడుకలను బుధవారం రాత్రి నుండి క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో పాస్టర్ చార్లెస్ ఫిన్ని స్థాపించిన హెబ్రోను ప్రార్థనా మందిరం లో సంఘ నిర్వాహకురాలు బేబి రాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక పాస్టర్లు చంద్రమళ్ళ సురేష్, జాన్ బాబులు ముఖ్య వక్తలు మగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి రక్షణ కొరకు ప్రభువుగా క్రీస్తు పరలోకం నుండి దిగి వచ్చారని వివరించారు. 2000 సంవత్సరాల క్రితం ఆయన చేసిన బోధనలు, మానవాళి ఆలోచనా విధానం లో మార్పు తీసుకురావడానికి నేటికి ఉపయోగ మార్గదర్శకం అవుతున్నాయని వివరించారు. క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపుతూ కొవ్వొత్తులు వెలిగించి ప్రభువును ఆరాధించి, ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకుని, నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామ సర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, తదితర క్రైస్తవ విశ్వాసులు, యువతీయువకులు,అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

**అపోస్తలిక్ ప్రార్థనా మందిరంలో...**

మండల కేంద్రమైన రాయవరం లోని దళిత వాడలో గల అపోస్తలిక్ ప్రార్థన మందిరంలో బుధవారం రాత్రి పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, డాక్టర్ బి నీరజ గ్రామ సర్పంచ్ చందమల్ల రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ పాలింగి చినబాబు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్ జోయల్ హాజరై ప్రభు యేసు జన్మ వృత్తాంతాన్ని వివరించారు. సృష్టిని కలిగించిన దేవుడు మనిషిగా దిగి రావడం అద్భుతం అని, మానవాళి కి మాదిరి చూపడానికే ఏసుక్రీస్తు దిగివచ్చారని వివరించారు. క్రీస్తు బోధనలతో ఎందరో జీవితాలు మార్చుకున్నారని, ఆయన బోధనలు గొప్పవారు సైతం అనుసరించి మహాత్ములుగా నిలిచిపోయారని వివరించారు. క్రీస్తు ప్రేమ తత్వం, ఆయన చూపిన రక్షణ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచిస్తూ, క్రీస్తు మార్గాన్ని అనుసరించడమే మనము ఆయనకిచ్చే క్రిస్మస్ బహుమానం అని వివరించారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా అనుసరించేది ఏసుక్రీస్తునని ఆయన బోధనలు ప్రపంచంపై ఎంతో ప్రభావం చూపాయని, పాపం లేకుండా బ్రతికి ఎందరికో ఆదర్శప్రాయంగా తనను తాను సమర్పించుకున్న వ్యక్తి క్రీస్తు యేసు అని కొనియాడారు. అనంతరం చిన్నారులు, యువతీయువకులు ప్రదర్శించిన నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పొలిమాటి సుధాకర్, ఎంపీటీసీ సభ్యులు గంటి రోజా, స్థానిక సంఘ పెద్దలు, క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్ల 10వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ మెట్ల సత్య నారాయణరావు 10వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం అమలాపురంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. నల్లవంతెన వద్ద, కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా గల మెట్ల ఘాట్, అదేవిధంగా మెట్ల స్మృతివనం, మెట్ల పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన జీవితాన్ని గడిపిన డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు అమలాపురం అభివృద్ధికి, ప్రజాస్వామ్య బలోపేతానికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్ మధుర్, దివంగత నేత తనయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, అముడా ఛైర్మన్ అల్లాడి స్వామినాయుడు, వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ కంచిపల్లి అబ్బులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, జనసేన సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్, ఆర్ డి ఎస్ ప్రసాద్, పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



### లబ్ధిదారులకు హౌసింగ్ లోన్

## మంజూరు పత్రాలను అందించిన ఎమ్మెల్యే అయితాబత్తుల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదలు ఎప్పుడు ఇళ్లు నిర్మించుకున్నా అది నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనేనని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణ హౌసింగ్ లోన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంటి కల సాకారం చేసి వారి కళ్లలో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టనుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే హౌసింగ్ లోన్ల విషయంలో ఏ లబ్ధిదారులు కూడా ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని ఆనందరావు చెప్పారు. లోన్ ఇప్పిస్తామని డబ్బులు ఇవ్వమని ఎవరైనా అడిగిన ఎడల తనకు తెలియపరచాలని ఎమ్మెల్యే చెప్పారు. హౌసింగ్ లోన్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు అవకతవకలకు తావు లేకుండా తానే స్వయంగా ప్రతీ లబ్ధిదారునికి మంజూరు పత్రాలను అందజేస్తున్నానని ఆయన తెలియజేశారు. అమలాపురం పట్టణం 30 వార్డులకు సంబంధించి 70 మంది లబ్ధిదారులకు లోను మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకట లక్ష్మి బాబ్జి, పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కర్రీ రామస్వామి, పెచ్చెట్టి విజయలక్ష్మి, కంచిపల్లి అబ్బులు, కౌన్సిలర్లు యెడీద శ్రీను, నాగదుర్గ ఆదిబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, గండి దేవి హారిక స్వామి, గోలకోటి విజయలక్ష్మి, జనసేన నాయకులు పిండి రాజా, భాస్కర్ల రామకృష్ణ, మాకిరెడ్డి పూర్ణిమ, బోనం సత్తిబాబు, ఈతకోట నాగేశ్వరరావు, కుంచె వెంకన్నబాబు, పలివెల శ్రీను, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### దేశాభివృద్ధికి పూలబాట పరిచిన

## నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి

### సోమేశ్వరంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి వేడుకలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లెటూరులే దేశానికి పట్టుకొమ్మలని మాటకు విలువనిస్తూ పల్లె ప్రాంతాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేయడం ద్వారా దేశాభివృద్ధికి పూలబాటలు వేసిన నాయకులు అటల్ బిహారీ వాజపేయి అని రాయవరం మండలం బిజెపి ఇంచార్జ్ కోన సత్యనారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు భారతరత్న దివంగత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి వేడుకలను రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శాఖ దుర్గా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయవరం మండల బిజెపి ఇంచార్జ్ కోన సత్యనారాయణ మాట్లాడుతూ పల్లెటూరులే దేశానికి పట్టుకొమ్మలనే మాటకు విలువనిస్తూ, దేశ వ్యాప్తంగా పల్లె ప్రాంతాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేయడం ద్వారా దేశాభివృద్ధికి పూలబాట లు వేసిన నాయకులు వాజ్పేయ్ అని కొనియాడారు. దేశంలో అభివృద్ధికి పెద్దపీట వేసిన నాయకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి అని ఆయన స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ పలు సంస్కరణలు చేసారని వివరించారు. శాంతి జయంతి ఉత్సవాల ద్వారా వాజ్ పేయ్ కి ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిరట్ల సుబ్బారావు, చింతా తమ్మిరెడ్డి, నిమ్మకాయ సాయిరాం ప్రసాద్, శాకా ధనుంజయ, ఈరెళ్ళ కృష్ణమూర్తి, మద్దిపాటి బ్రహ్మయ్య చౌదరి, అంగర జనార్ధన స్వామి, అబ్బిరెడ్డి శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## చలో ద్వారకాతిరుమల

### రాష్ట్ర దూదేకుల నూర్ భాషా సమావేశం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర దూదేకుల నూర్ భాషా సమావేశానికి తరలిరావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు షేక్ మౌలానా, రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం కార్యదర్శి షేక్ చిన్న బాదుల్లాలు కోరారు. మండపేటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28 ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్వారకాతిరుమలలోని వీ కన్వర్షన్ హాల్లో ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఏలూరు జిల్లా నూర్ భాషా సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషాలు తరలివచ్చి కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరారు. ద్వారకా తిరుమలలో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు మదీనా తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్‌లో

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్‌లో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ అధ్యక్షతన,కార్యదర్శి డెంకాడ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ, కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్‌లో కుల, మతాలకు అతీతంగా అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ రంజాన్, క్రిస్మస్, ఉగాది వంటి పర్వదినాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సౌహార్దం మార్గాలను ఆచరణలో పెట్టుకుంటూ ప్రెస్ క్లబ్ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు సాయినాథ్ మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా సౌహార్ద వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ప్రెస్ క్లబ్‌కు చెందిన పలువురు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎడిటర్ వాయిస్

# రుషికొండ ప్యాలెస్‌కి మాల్దీవుల తరహా కొత్త హంగులు

విశాఖ సాగర తీరం వద్ద ఉన్న రుషికొండ ప్యాలెస్ ప్రస్తుతం ఉన్న షేప్ ని మారిస్తేనే తప్ప వినియోగంలోకి తేవడం కష్టం అని మంత్రివర్గ ఉప సంఘం అభిప్రాయపడుతోంది ఎందుకంటే ప్రస్తుతం నిర్మాణం జరిగిన దానిని పూర్తిగా హెటల్స్ వంటి వాటికి లీజుకు ఇవ్వడం కుదరదు అని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హెూటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని మంత్రులు పయ్యావుల కేశవ్ కందుల దుర్గేష్ తెలిపారు. అదనంగా మరిన్ని నిర్మాణాలు చేపడతామని అలా అయితేనే లీజుకు తీసుకుంటామని ప్రతిపాదనలు వస్తున్నాయని చెబుతున్నారు.

ఆతిధ్య రంగం కోసమే :

ఇక ఈ భవనాలను ఎంతకాలం ఉంచుకున్నా ప్రభుత్వానికి అదనపు భారంగానే ఉంటుందని అందుకే ఏదో ఒకటి చేసి లీజుకు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చామని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే కనుక హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇవ్వాలని నిర్ణయించామని అంటున్నారు. దాని కోసం ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు వారు చెబుతున్నారు.

అడ్డంకులు ఇవే : అయితే సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం రుషికొండపై ఉన్న తొమ్మిది ఎకరాలకు గానూ ఏడు ఎకరాలలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఉందని వారు గుర్తు చేస్తున్నారు. అందువల్ల కేవలం మిగిలిన రెండు ఎకరాలు ఎలా వినియోగించాలన్న అంశంపై సుదీర్ఘంగా మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో చర్చించామని చెప్పారు. వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పుకొచ్చారు. బీచ్ ఫ్రంట్ వినియోగంలో ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు పుదుచ్చేరి తరహా విధానాలను రుషికొండ ప్యాలెస్ విషయంలో పాటిస్తే బాగుంటుందని కూటమి ప్రభుత్వం ఆలోచనగా ఉందని అంటున్నారు.

రెండుగా విభజిస్తూ : ఇక రుషికొండ ప్యాలెస్ లోని ఒక భాగాన్ని హెటళ్ళ కోసం లీజుకి ఇస్తారు. అలాగే చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఇతర అవసరాల కోసం ఉంచేలా నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. రుషికొండ మీద మొత్తంగా తొమ్మిది ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందని మంత్రి పయ్యావుల చెప్పారు. అయితే సీఆర్ జెడ్ నిబంధనలను పరిశీలించిన అనంతరం రుషికొండపై కేవలం 60 వేల చదరపు అడుగుల్లో నిర్మణానికి మాత్రమే అనుకూలంగా ఉందని తెలిసిందని అన్నారు. అందువల్ల దాన్ని ఎలా వినియోగించాలనే అంశంపై పలు సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ వయబుల్ ప్రాజెక్టుపైనే తాము దృష్టి సారించామని చెప్పారు.

త్వరలోనే తుది నిర్ణయం : ఇక రుషికొండ ప్యాలెస్ ని సాధ్యమైనంత తొందరలో ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా వినియోగించాలని భావిస్తున్నామని పయ్యావుల చెప్పారు. ఈ నేపధ్యంలో ఈ నెల 28న మరోసారి భేటీ కీలక ప్రతిపాదనలతో నివేదికను తయారు చేస్తామని దాన్ని కేబినెట్ లో పెట్టిన తరువాత రుషికొండ విషయంలో ఏమి చేయాలన్నది వెల్లడి అవుతుందని చెప్పారు. మొత్తానికి కొత్త ఏడాది నాటికి రుషికొండ ప్యాలెస్ కి ఒక రూపూ షేపూ వస్తాయని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# కేసీఆర్ జగన్‌లది న్యూట్రల్ ఫ్రంట్‌నా..?

దేశంలో ఎన్నో ఫ్రంటులు వచ్చాయి. ఫ్రంట్ రాజకీయాలు దేశంలో గత నాలుగు దశాబ్దాలుగా సాగుతూ వస్తున్నాయి. ఇందులో కొన్ని సక్సెస్ అయ్యాయి. చాలా వరకూ ఫెయిల్ అయ్యాయి. 1977లో జనతా పార్టీ ప్రయోగం తొలిసారిగా కాంగ్రెసేతర రాజకీయ వేదికగా నిలిచి విజయవంతం అయింది. ఆ తరువాత పదేళ్ళకు నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు అయింది. అది కూడా సక్సెస్ అయి అధికారం అందుకుంది. ఇక 1996 ప్రాంతంలో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు అయి ఇద్దరు ప్రధానులను అందించింది. ఆ తరువాత యూపీయే ఎన్డీయే అన్న రెండు ఫ్రంట్లు మాత్రమే మిగిలాయి. ఈ రోజుకీ అవే ఉన్నాయి. యూపీయే కాస్తా ఇండియా కూటమిగా మార్పు చెందింది. 2024 ఎన్నికల్లో పోటీ చేసినా ఫలితం లేకపోయింది. ఎన్డీయే మాత్రం వాజ్ పేయి హయాంలో ఏకంగా ఆరున్నరేళ్ల పాటు మోడీ హయాంలో గత పన్నెండేళ్ళ పాటు దేశాన్ని ఏలుతూ వస్తోంది.

**న్యూట్రల్ స్టాండ్ తో :**

ఇదిలా ఉంటే జాతీయ రాజకీయాల్లో ఇపుడు కీలక విభజన అన్నది స్పష్టంగా కనిపిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలతో పాటు వామపక్షాల వంటి పార్టీలు అన్నీ కూడా తమ రాజకీయ సిద్ధాంతాలకు తగినట్లుగా ఉన్న రెండు జాతీయ కూటములలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకున్నాయి. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ఉంటే బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే నడుస్తోంది. ఇలా ఎంచుకునే పార్టీలకు బీజేపీ కాంగ్రెస్ లతో మంచి రిలేషన్స్ ఉంటేనే అది సాధ్యపడుతోంది. కానీ ఈ రెండు జాతీయ పార్టీలను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఏ వైపూ లేకుండా న్యూట్రల్ స్టాండ్ తీసుకుని ఉన్నాయి. అలా చూస్తే తెలుగు నాట రెండు ప్రాంతీయ పార్టీలు కనిపిస్తాయి.



తెలంగాణాలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ. ఈ రెండు పార్టీలు కూడా తమ ప్రాంతీయ రాజకీయాలకు సరిపడని కారణంగా బీజేపీ కాంగ్రెస్ తో దూరం పాటిస్తున్నాయి.

**ఆప్షన్ల కోసం :** అయితే అటు జగన్ కానీ ఇటు కేసీఆర్ కానీ జాతీయ స్థాయిలో సరైన రాజకీయ వేదిక అండ కోసం చూస్తున్నాయని అంటున్నారు. ఎందుకంటే ప్రాంతీయ స్థాయిలో రాజకీయం చేయాలంటే బలమైన దన్ను వర్తమానంలో అవసరంగా ఉంది. వైసీపీ విషయం చూస్తే బీజేపీ టీడీపీ కూటమితో చేతులు కలిపి ఏపీలో అధికారంలో ఉంది. అలా బీజేపీతో గతంలో ఉన్న కొంత సాఫ్ట్ కార్నర్ ఇపుడు ఏ విధంగానూ అక్కరకు రావడం లేదు, తమకు రాష్ట్రంలో ప్రత్యర్థిగా ఉన్న ఎన్డీయే లో వైసీపీది కలవడం అన్నది కలలో మాట. మరి ఇండియా కూటమిలో చేరేందుకు అభ్యంతరాలు ఏమిటి అంటే బోలెడు ఉన్నాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తాను జైలు పాలు అయ్యాను తన మీద తప్పుడు కేసులు పెట్టించారు అని జగన్ లో ఈ రోజుకీ ఆగ్రహం ఉందని అంటారు. దాంతో ఈ రెండు జాతీయ శిబిరాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. కేసీఆర్ విషయం కూడా అలాగే ఉంది. తెలంగాణాలో కాంగ్రెస్ తోనే ఆయన రాజకీయ పోరాటం అంతా ఉంది. అలాగే బీజేపీతో చేతులు కలిపితే మైనారిటీల ఓట్ల తో పాటు అనేక ఇతర ఓట్లు కూడా పోతాయన్న బెంగ ఉంది. దాంతో రెండు పార్టీలకు సమ దూరం ఆయన పాటిస్తున్నారు. అయితే జగన్ కానీ కేసీఆర్ కానీ కొత్త ఆప్షన్ల కోసం అన్వేషిస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది.

**ప్రాంతీయ పెత్తనంతో :** అయితే గతంలో యునైటెడ్ ఫ్రంట్ మాదిరిగా ప్రాంతీయ పార్టీలను ముందు పెట్టి కాంగ్రెస్ వెనక ఉండి సారధ్యాన్ని వాటికే అప్పగించే విధానం కనుక ఇండియా కూటమిలో వస్తే కనుక అటు కేసీఆర్ కానీ ఇటు జగన్ కానీ తమ ఆలోచనలు మార్చుకోవచ్చు అన్న చర్చ అయితే ఉంది. అది జరగాలీ అంటే కాంగ్రెస్ ఇండియా కూటమి నాయకత్వం బాధ్యతల నుంచి పక్కకు తప్పుకోవాలి. బీహార్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ నాయకత్వం మీద ఇండియా కూటమిలో ఇతర పక్షాలు అసంతృప్తి వ్యక్తం చేశాయని అంటున్నారు. అఖిలేష్ యాదవ్ పగ్గాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వార్తలు వచ్చాయి. ఇటీవల ఆయన హైదరాబాద్ వచ్చినపుడు బీఆర్ఎస్ అగ్ర నేత కేటీఆర్ తో కలసి ఎక్కువ సేపు గడిపారు. దాంతో కొత్త సమీకరణలకు తెర తీస్తున్నారా అన్న చర్చ సాగుతోంది ఏది ఏమైనా 2026 మే నెలలో జరగబోయే తమిళనాడు పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల తరువాత ఇండియా కూటమిలో మార్పులు ఉంటాయని అంటున్నారు. స్టాలిన్ రెండోసారి గెలిచినా లేక మమత నాలుగో సారి గెలిచినా ఇండియా కూటమిలో కాంగ్రెస్ సారధ్యానికి ముప్పు తప్పదని అంటున్నారు. అలా మారిన రాజకీయ నేపధ్యం ఉంటే కనుక జగన్ కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అన్నది కూడా వేరే చర్చగా ఉండబోతోంది.

# మేకపాటి ఫ్యామిలీ తప్పుకున్నట్లేనా... వైసీపీ సెర్చింగ్!

మేకపాటి రాజమోహన్ రెడ్డి. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో బిగ్ షాట్. ఆయన 1980ల నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మొదట్లో ఉదయగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచినా 1989 తరువాత ఎంపీగానే తన ప్రస్థానం అని నిర్ణయించుకుని పార్లమెంట్ మెట్లెక్కారు. ఆయన మొత్తం తన రాజకీయ జీవితంలో అనేక సార్లు ఎంపీగా గెలిచారు. ఒంగోలు, నెల్లూరు నుంచి ఎంపీ అయ్యారు. కాంగ్రెస్ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మేకపాటి 2009లో వైఎస్సార్ మరణం తరువాత జగన్ వైపు వచ్చారు. వైసీపీ నుంచి 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి జగన్ తరువాత రెండవ ఎంపీగా పార్లమెంట్ లో నిలిచారు. ఆయన 2019లో తన ప్రత్యక్ష రాజకీయ జీవితానికి స్వస్తి పలికి తన పెద్ద కుమారుడు మేకపాటి గౌతం రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

**మంత్రి అయినా కూడా :**

ఇక జగన్ కి మంచి మిత్రుడుగా గౌతం రెడ్డి ఉండేవారు. నిజానికి ఆయన వల్లనే మేకపాటి కాంగ్రెస్ ని వీడి వైసీపీలో చేరారు అని చెబుతారు. అలా జగన్ కి పెద్దాయనకు వారధిగా ఉన్న గౌతం రెడ్డి 2019లో జగన్ ప్రభుత్వంలో కీలకమైన ఐటీ భారీ పరిశ్రమలు సహా అనేక శాఖలను నిర్వహించారు. అయితే ఆయన 2022లో హఠాత్తుగా మరణించడంతో వైసీపీకి మేకపాటి ఫ్యామిలీకి అది పెద్ద లోటుగా మారింది. గౌతం రెడ్డి ప్లేస్ లో తమ్ముడు విక్రం రెడ్డి నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి ఉప ఎన్నికల్లో గెలిచారు. ఇక ఆయన గెలిచాక మంత్రివర్గంలోకి తీసుకోలేదు. దాంతో మేకపాటి ఫ్యామిలీలో కొంత అసంతృప్తి నాడే ఏర్పడింది అని చెప్పుకున్నారు.

**ఓటమి తరువాత :** ఇక మేకపాటి ఫ్యామిలీ వైసీపీ ఓటమి తరువాత దూరం పాటిస్తోంది అని ప్రచారం సాగుతోంది. విక్రం రెడ్డి కూడా ఎక్కువగా వ్యాపారాలు చూసుకుంటూ వస్తున్నారు. దాంతో పాటుగా మేకపాటి రాజమోహన్ రెడ్డి తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికల ముందే పార్టీని వీడిపోయారు. అలా నెల్లూరు జిల్లాలో ఎంతో పట్టు ఉండి నాలుగైదు అసెంబ్లీ నియోజకవర్గాలను శాసించే బలమైన కుటుంబం అయితే ఇపుడు వైసీపీ నుంచే కాదు రాజకీయాల నుంచి దూరం జరుగుతోంది అన్నదే హాట్ ప్రచారంగా ఉంది.

**కారణాలు అవేనా :** ఇదిలా ఉంటే వైసీపీ నుంచి మేకపాటి ఫ్యామిలీ దూరం కావడానికి కారణాలు ఎన్నో ఉన్నాయని అంటున్నారు అధినాయకత్వం ఒంటెద్దు పోకడలతో పాటు తమకు గతంలోలా ప్రాముఖ్యత లేకపోవడం గౌతం రెడ్డి లేని లోటు మేకపాటి పెద్ద వారు కావడం వంటివి ఉన్నాయని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వ్యాపార వ్యవహారాలు బోలెడు ఆ ఫ్యామిలీకి ఉన్నాయని చెబుతున్నారు. వాటిని చూసుకోవడానికి ఇపుడు ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు అని అంటున్నారు. ఈ మధ్యనే నెల్లూరు వచ్చిన మేకపాటి వైసీపీ మీద తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. జగన్ పొగిడే వారిని కాకుండా పార్టీ కోసం పనిచేసేవారిని చేరదీయాలని సూచించారు. ఇవన్నీ చూసినపుడు అభిమానంతో పెద్దాయన చెప్పాల్సింది చెప్పారని అంటున్నారు. దాంతో వైసీపీ సంబంధించి మేకపాటి బంధం ముగుస్తోందా అన్న సంకేతాలు ఇచ్చారా అన్నది మరో చర్చ.

**వైసీపీ వేట :** ఇక మేకపాటి ఫ్యామిలీ



అంటీ ముట్టినట్లుగా ఉండడంతో పెద్దా రెడ్ల రాజ్యమైన నెల్లూరు జిల్లాలో అంతే బలం ఉన్న రెడ్ల కోసం వైసీపీలో వేట మొదలైంది అని అంటున్నారు. టీడీపీలో ఉంటూ ఇపుడు కీలక స్థానంలో ఉన్న ఒక బడా కుటుంబాన్ని వైసీపీలోకి తీసుకుని రావడానికి చూస్తున్నారు అని అంటున్నారు వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని నెల్లూరు నుంచి ఎంపీగా పోటీ చేయాలని కోరుతున్నట్లుగా చెబుతున్నారు. సో మేకపాటి ఫ్యామిలీ ఈ పరిణామాలను ఎలా చూస్తుందో అన్న చర్చ కూడా సాగుతోంది.

# జుట్టుకు రంగు అక్కర్లేదు ఓ ఉసిరికాయ చాలు..



హెల్త్ వాయిస్

## తెల్ల జుట్టు కాస్తా నల్లగా మారుతుంది.. ఎలా వాడాలో చెప్పిన డాక్టర్

విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరి, జుట్టుకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఉసిరిని ఎక్కువగా వాడతారు. అయితే, దాని ప్రయోజనాలు వీటికి మాత్రమే పరిమితం కాదు. తెల్ల జుట్టును నల్లగా చేయడానికి ఉసిరి కాయను ఉపయోగించవచ్చని నిపుణులు అంటున్నారు. ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ ఉపాసన వోహ్రా తెల్ల జుట్టుకు ఉసిరి ఎలా వాడాలో చెప్పారు. ఈ రోజుల్లో జుట్టు సమస్యలు సర్వసాధారణంగా మారాయి. జుట్టు రాలడం, పల్చబడటం, జుట్టు పెరుగుదల ఆగిపోవడం. వీటితో పాటు తెల్ల జుట్టు సమస్య కూడా చాలా మందిని వేధిస్తుంది. నల్ల జుట్టు తెల్లగా మారే సమస్య ఇప్పుడు చాలా సాధారణం అయిపోయింది. బిజీ లైఫ్‌స్టైల్, చెడు తిండి అలవాట్లు, ఆహారంలో తగిన పోషకాలు లేకపోవడం, సూర్యరశ్మి, జన్యు సంబంధిత సమస్యలు, ఒత్తిడి వంటి కారణాల వల్ల తెల్ల జుట్టు వస్తుంది. ఒకప్పుడు వయసు పైబడ్డ వారికి తెల్ల జుట్టు సమస్య వచ్చేది. ఇది కాలాక్రమేణా జరిగే విషయమే. ఇందులో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే, ఈ రోజుల్లో యువతలో కూడా ఈ సమస్య వస్తుంది. అంతేందుకు చిన్న పిల్లల్లో తెల్ల జుట్టు సమస్య వస్తుంది. ఇందుకు మెలనిన్ సరిగ్గా లేకపోవడమే కారణం. నిండా ముప్పై నిండక ముందే చాలా మందికి జుట్టు నెరిసిపోతుంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. మార్కెట్లో దొరికే రంగులు, కెమికల్ డైలు వాడుతుంటారు. ఇవి తాత్కాలికంగా జుట్టు రంగును మారుస్తాయి. అయితే, జుట్టుకు సంబంధించిన ఇతర సమస్యలకు కారణమవుతాయి. అయితే, జుట్టుకు రంగు, కెమికల్ డై వాడకుండానే సహజంగా నల్లగా మార్చుకోవచ్చని ఆయుర్వేద డాక్టర్ ఉపాసన వోహ్రా చెబుతున్నారు. ఇందుకోసం ఉసిరికాయ ఉంటే చాలు. ఉసిరికాయతో తెల్ల జుట్టును నల్లగా ఎలా మార్చుకోవాలో ఇప్పుడు చుద్దాం.

**తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఉసిరి**

ఉసిరిలో సహజ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జుట్టు రంగును పెంచడంలో ప్రభావాన్ని చూపుతాయి. తెల్ల జుట్టుకు ఉసిరి అప్లై చేయడం వల్ల జుట్టు యొక్క పిహెచ్ స్థాయి సమతుల్యం అవుతుంది. ఇది జుట్టు బూడిద రంగులోకి మారకుండా నిరోధిస్తుంది. ఉసిరిలో మంచి మొత్తంలో కాపర్ ఉంటుంది. ఇది మెలనిన్ ఉత్పత్తికి సాయపడుతుంది. జుట్టుకు నల్ల రంగు ఇచ్చేది మెలనిన్. అందుకే ఉసిరి తెల్ల జుట్టుకు ప్రయోజనకరంగా ఉంటుంది. జుట్టును నల్లగా చేయడమే కాకుండా దాని ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇక, తెల్ల జుట్టుకు ఉసిరికాయని ఎలా వాడాలో డాక్టర్ ఉపాసన చెప్పారు. ఆ వివరాలపై ఓ లుక్కేద్దాం.

**కావాల్సిన పదార్థాలు**

ఉసిరి కాయలు - ఓ రెండు లేదా మూడు (పెద్ద సైజులో ఉన్నది ఒక్కటైనా సరిపోతుంది)

ఇనుప కడాయి, దానిపై మూత

**తయారీ విధానం**

ఓ పెద్ద ఉసిరికాయ లేదా రెండు మూడు చిన్న ఉసిరికాయల్ని తీసుకుని బాగా తురుముకోవాలి. ఉసిరి తురుముని ఒక గిన్నెలోకి తీసుకోండి. ఆ తర్వాత ఉసిరి తురుమును ఒక ఇనుప కడాయిలోకి తీసుకోండి. ఆ ఉసిరి తురుమును అలాగే ఉంచి దానిపై మూత పెట్టండి. ఒక రాత్రంతా లేదా అది నల్లగా మారేంత వరకు మూత అలాగే ఉంచండి. ఉసిరి తురుము నల్లగా అయినా తర్వాత దాని నుంచి రసాన్ని ఫిల్టర్ చేయండి.

**వాడే విధానం**

నల్లగా మారిన ఉసిరి రసాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు బాగా అప్లై చేయాలి. ఇలా అప్లై చేసి ఐదు గంటల పాటు అలాగే ఉంచాలని డాక్టర్ ఉపాసన వోహ్రా చెబుతున్నారు. ఐదు గంటల పాటు అలాగే ఉంచిన తర్వాత.. తల స్నానం చేయాలని డాక్టర్ సూచిస్తున్నారు. తలస్నానం కోసం షాంపూ వాడకూడదని డాక్టర్ చెబుతున్నారు. నార్మల్ వాటర్‌తో వాష్ చేసుకోవాలని చెప్పారు. ఈ చిట్కాతో పాటు ఇతర టిప్స్ కూడా తెల్ల జుట్టును నల్లగా మార్చడంలో సాయపడతాయి.

**ఉసిరి పొడి చిట్కా**

ఒక గిన్నెలో హెన్నా తీసుకొని ఉసిరి పొడితో బాగా కలపండి. ఇప్పుడు కొబ్బరి నూనె, నీటిని కలిపి పేస్టులా చేయండి. ఈ హెయిర్ డై జుట్టును నల్లగా చేయడానికి సాయపడుతుంది. ఈ హెయిర్ మాస్క్‌ను తలపై 3 నుంచి 4 గంటలు ఉంచండి. ఈ డైని ప్రతి 15 రోజులకు ఒకసారి జుట్టుకు అప్లై చేయవచ్చు.

**ఉసిరితో హెయిర్ డై**

తెల్ల జుట్టును నల్లగా చేయడానికి.. ఉసిరి కాయల్ని వాడండి. 2-3 పచ్చి ఉసిరి కాయల్ని మెత్తగా పేస్ట్ చేయండి. ఈ పేస్టుకు టీ ఆకులు జోడించండి. ఆ తర్వాత సగం నిమ్మకాయ నుంచి రసాన్ని పిండుకుని.. ఆ పేస్టులో కలపాలి. ఇంకేముంది హెయిర్ డై సిద్ధమైనట్టే. అయితే, తెల్ల జుట్టుకు హెయిర్ డై వేసే ముందు.. ఏదైనా నూనెను అప్లై చేసుకోండి. ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేయండి. జుట్టు పూర్తిగా ఆరిన తర్వాత డై వేయండి. ఈ నేచరల్ డై నెలకు ఓ రెండు సార్లు వాడటం వల్ల తెల్ల జుట్టు కాస్తా నల్లగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

### రోడ్డు ప్రమాదంలో

## ఇద్దరు కోనసీమ వాసులు మృతి





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అంబేద్కర్ కోనసీమ వాసులు మృతి చెందారు. కాట్రేనికోన మండలం పల్లంకుర్రుకు చెందిన విద్యాసాగర్ (38), పిగన్నవరం మండలం చాకలిపాలేనికి చెందిన గెద్దం సందీప్ (34) చింతూరు మండలంలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. గురువారం క్రిస్మస్ సెలవు కావడంతో స్వస్థలాలకు వెళ్లేందుకు బుధవారం ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పాల కాలువ దాటిన తర్వాత ఆగి ఉన్న కారును ఢీకొని తీవ్రంగా గాయపడి మృతి చెందారు.

## వాజపేయి 101వ జయంతి ఉత్సవాలు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 25 డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి వారి 101వ జయంతి సందర్భంగా రావులపాలెం బిజెపి పార్టీ కార్యాలయం నందు తమలంపూడి రామకృష్ణారెడ్డి వారి అధ్యక్షతన ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు పాల్గొని అటల్ బిహారీ వాజ్పేయి వారి గొప్పతనం గురించి మరి ఒకసారి గుర్తు చేసుకోవడం జరిగింది.

# గొప్ప మానవతావాది “మెట్ల”

### మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాళులు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దివంగత మెట్ల సత్యనారాయణ రావు గొప్ప మానవతావాదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మెట్ల సత్యనారాయణ రావు వర్ధంతి సందర్భంగా అమలాపురంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మెట్ల సత్యనారాయణ రావు పార్టీకి అందించిన సేవలను స్మరించారు. ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజాస్వామ్య బలోపేతానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త నుంచి నాయకుడిగా, మంత్రిగా ఎదిగి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తని అన్నారు. పార్టీ పట్ల అంకితభావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవా భావం,ప్రతి కార్యకర్తకు ఆదర్శమని తెలిపారు. ఆ దివంగత నాయకుడి ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, వాసంశెట్టి చినబాబు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ పూర్వ జిల్లా అధ్యక్షుడు యాళ్ళ వెంకటరామ మోహన్ రావు, బీజేపీ పూర్వ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు,జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర సాయి,అరిగెల తేజ వెంకటేష్, బండి శ్రీనివాస్,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమలాపురంలో మాజీ ప్రధాని వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్వీ నాయుడు అధ్యక్షతన అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు పాల్గొని అటల్ బిహారీ వాజ్పేయికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాళ్ల దొరబాబు మాట్లాడుతూ, దేశానికి ఆదర్శవంతమైన నాయకుడిగా అటల్ బిహారీ వాజ్పేయి నిలిచారని, ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గంధం పల్లంరాజు మాట్లాడుతూ, వాజ్ పాయ్ పాలనలో అమలైన గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు లింకు రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే స్వర్ణ చతుర్భుజి పథకం కింద దేశవ్యాప్తంగా నాలుగు లైన్ల జాతీయ రహదారుల విస్తరణ జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను, చిలకమర్రి కస్తూరి, చిలకమర్రి సాగర్, వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ సిస్ట కుటుంబరావు, సుంకర సాయి, కట్టా నారాయణ మూర్తి, నల్లా సత్తిబాబు, గుమళ్ళ రెడ్డి నాయుడు, ఎర్రమిల్లి పాండు రంగారావు, కర్రి తాతారావు, గోను మడతల కనకరాజు, సుబ్బారావు, కట్టా జనార్ధన్, అరిగెల తేజ వెంకటేష్, ఆకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన పంచాయితీ ఏర్పాటుతో మాత్రమే

## మా గ్రామం అభివృద్ధి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి మేజర్ పంచాయితీ లో ఉన్న వాసలతిప్ప గ్రామం 1500 మత్సకార జనాభా ను కలిగి ఉంది అయితే అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో ఒకటిగా మిగిలింది, విద్య శాతం 100% నికి కేవలం 5% కలిగి ఉంది అక్కడి పిల్లలు చదువుల కొరకు కనీసం 20 కిలోమీటర్లు వెళ్తే గాని చదువు కొనసాగించడం కష్టంగా మారింది, పేద ప్రజలు కావడం బస్సు సౌకర్యం వంటివి లేకపోవడం వలన మత్స్య సంపద అమ్మకానికి ఇక్కట్లు పడడం వంటి అంశాలు వారిని పేదరికంలో నుండి బయటకు తీసుకుని రాలేకపోతున్న అంశం అని వారు ఓటు వేయడానికి కనీసం 5 కిలోమీటర్లు నడిచి వెళ్ళాల్సిన అవసరం ఏర్పడడం, గత 75 సంవత్సరాలలో ఒక్కరు కూడా మత్సకారుల నుండి సర్పంచ్ కాకపోవడం వంటి విషయాలు వివక్ష అంశాలుగా పరిగణిస్తూ యువ హై కోర్టు న్యాయవాది యస్ సుభాష్ ఆ గ్రామాన్ని న్యాయపరంగా దత్తత తీసుకుని వారికి జి ఓ నెంబర్ 1735 ప్రకారం నూతన పంచాయితీ ఏర్పాటు చేయడానికి ప్రజలను చైతన్యపరచి కొత్త పంచాయితీ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలు లాభాలను ప్రజలందరికి తెలియచేసి గ్రామ సభ లో తీర్మానం చేయించడం లో కీలక కృషి చేసి జిల్లా పంచాయితీ అధికారులకు గ్రామం పంచాయితీ ఏర్పాటు వలన వచ్చే లాభాలను డీటెయిల్డ్ రిప్రజంటేషన్ ను ప్రజల ద్వారా అందించడంలో పాత్ర వహించారనీ గ్రామస్తులు తెలిపారు,ఈ కార్యక్రమంలో వాసలతిప్ప గ్రామం తరుపున 30 మంది పెద్దలు పాల్గొన్నారు ఈ గ్రామంలో ఒక్కరు కూడా ప్రభుత్వ ఉద్యోగి లేరని ఈ గ్రామంలో విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులు గా తీర్చే విధామూగ కృషి చేస్తామని యువ న్యాయవాది సుభాష్ తెలిపారు, అంతే కాకుండా నక్కా రామేశ్వరం, సీతారాంపురం గ్రామాలను కొమరగిరిపట్నం మేజర్ పంచాయితీ నుండి వేరు చేసి నూతన పంచాయితీ ఏర్పాటుకు సబ్ కలెక్టర్‌కి ప్రజలచేత వినతి పత్రాలు అందించి 5000 జనాభా కలిగిన నక్కా రామేశ్వరం సీతారాంపురం గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డారు.

# యేసు క్రీస్తు బోధనలతో సమాజంలో శాంతి, ఐక్యత

### క్రిస్మస్ వేడుకల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** యేసుక్రీస్తు బోధనలు ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయని, సాటి మనుషుల పట్ల ప్రేమ, దయ కలిగి వారిని ప్రేమించు అనే యేసుక్రీస్తు మాటలు సదా ఆచరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని మద్దాల వారి పేట, ఎంఎస్ఎన్ కాలనీ, బి ఎస్ ఆర్ కాలనీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పళ్ళంరాజుతో కలిసి పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకునే పండుగని, యేసుక్రీస్తు చూపించిన ప్రేమ, కరుణ, దయ, శాంతి ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేదవారికి వృద్ధులకు, వితంతులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పళ్ళం రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, సంఘ పెద్దలు, క్రైస్తవ జన సమూహం, వాసంశెట్టి చినబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం అమలాపురం జిల్లా బీజేపీ కార్యాలయంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో భీష్మ పితామహుడు వాజ్ పేయి అని అన్నారు. రాజనీతజ్ఞుడుగా, రాజకీయాలలో అజాతశత్రువు అనే గుర్తింపు ఆయనకు ఉంది. ఆయన హయాం లో జరిగిన పోక్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రోడ్ల అభివృద్ధి లాంటి కార్యక్రమాలు భారతదేశ గమనాన్ని మార్చేశాయన్నారు. దేశానికి వాజ్ పేయి చేసి సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు చిలకమర్తి కస్తూరి, ఇళ్ల సత్యనారాయణ, తిక్కా సత్యనారాయణ, సంసాని రత్నకుమార్, దాకే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రావులపాలెం మరియు వెదిరేశ్వరం గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, క్షమాగుణాలకు ప్రతీక అని అన్నారు.సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.యేసుక్రీస్తు బోధించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ బొమ్మి



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో గురువారం మిస్పా బీబీసీ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రార్ధనా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్ ముఖ్యఅతిథిగా హాజరై సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాం క్షలు తెలియజేసారు. అనంతంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని శాంతి,సమాధానం కరుణ, ప్రేమ కలిగిన ఏసుక్రీస్తు వారు లోక రక్షకుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు మదర్ దెరిస్సా చెప్పినట్లుగా ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల మిన్న అన్నట్లుగా ప్రతి ఒక్కరు పేదవానికి సహాయం చేయాలని, ఒకరినొకరు ప్రేమ,అభిమానం, జాలి, కరుణ కలిగి ఉండాలని, ఏసుక్రీస్తు వారి వలె అందరూ స్వఛమైన మార్గంలో నడవాలని అప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, రేవు శ్రీనివాసరావు జల్లి ఏడుకొండలు, వర్ధనపు కృష్ణ, రొక్కాల విజయ్, రొక్కాల జాన్ ప్రసాద్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన దినోత్సవం వాజ్‌పేయి జయంతి వేడుకలు : పాలూరి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా బిజెపి కొత్తపేట మండలం అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు ఆధ్వర్యంలో అటల్ జీ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని భారతరత్న మాజీ ప్రదానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలూరి మాట్లాడుతూ రాజకీయ భీష్మపితామహ, జాతిగర్వించదగ్గ ప్రదానమంత్రిగా వాజ్ పాయ్ బ్రహ్మచారి మొదటిసారి 2 వ లోక్ సబకు ఎన్నికయ్యారు 3వ,9 వ లోకసభ తప్పించి 14 వ లోక్ సభవరకు ప్రాతినిధ్యం వహించారు. ప్రధానిగా 3 సార్లు ఎన్నికయ్యారని స్వాతంత్ర్యం సిద్ధించి దేశానికి ఎంతమంది ప్రదానులుగాచేసిన అభివృద్ధి మాత్రం బిజెపి పాలనలో వాజ్‌పేయి హయాంలోనే జరిగిందని అన్నారు కార్గిల్ యుద్ధవిజేత, నేషనల్ హైవే ప్రదాత, మహిళల అభివృద్ధి కోసం మహిళా సంఘాల సృష్టికర్త, గ్రామీణుల ఆరోగ్యం కొరకు ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీలకు అభివృద్ధి చేసారు. 2015లో భారతరత్న అవార్డు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాధవస్వామి, కోటిపల్లి సుబ్రమణ్యం, కోటిపల్లి దామోదర్, అన్యం సత్యనారాయణ, బి వి వి సత్యనారాయణ, సబ్బవరపు సత్యనారాయణ, అజ్జరపు సత్యనారాయణ లు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థలలో జనభా థామాషా ప్రకారం

## 52శాతం రిజర్వేషన్‌ల సాధనకై బి.సి. చైతన్య వేదిక



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 28వ తేదీ ఆదివారం 2.30 గంటలకు రావులపాలెం (ఈతకోట సెంటర్)నందు బి సి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 స్థానిక సంస్థలలో బి.సి.లకు జనభా థామాషా ప్రకారం 52శాతం రిజర్వేషన్లను పెంచి ఏబిసిడిలుగా వర్గీకరించాలి జనగణనలో సమగ్ర కుల గణన చేయాలి. ఐ యస్ ఈ డబ్ల్యూ యస్ రిజర్వేషన్లను పునః సమీక్షించాలి. బి.సి.లకు రక్షణ చట్టం వెంటనే చేయాలి.బి.సి.లకు చట్ట సభలలో జనాభా థామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి మహిళా రిజర్వేషన్లలో బి.సి. మహిళలకు సబ్ కోటా కేటాయించాలి. కడలి పార్ధ సారధి కొత్తపేట మండలం బీసీ సెల్ అద్యక్షుడు తెలియజేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండించి నిరసన



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం మొగళ్ళమూరు గ్రామంలో బిజెపి అల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్లో హిందువులపై జరిగిన దాడికి గురువారం నిరసన తెలియజేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టి భారత ప్రభుత్వం వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని బంగ్లాదేశ్ పై నిరసన తెలుపుతూ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చిలకమర్రి కస్తూరి మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉండాలని అలా ఐక్యమత్యం లేని సమయంలో భవిష్యత్తులో ఇలాంటి దాడులు మరెన్నో చవిచూడాల్సి వస్తుందని అన్నారు. కనుక ఈ వాస్తవాన్ని గ్రహించి ఇకపై ఐక్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల బజరంగ్దళ్ ప్రముఖ్ అల్లు అజయ్, బొంతు వెంకటేశ్వర్లు, యాళ్ల బిందాస్, నార్ని దొర, ఏకుల దుర్గా, కట్టా అనిల్, యార్లగడ్డ రామకృష్ణ, తులా రామకృష్ణ, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



### శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి

# 'బిగ్ బాస్' విజేత కావడం గర్వకారణం : డైరెక్టర్ శ్యామ్

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ గురువారం సందడితో నిండిపోయింది. బిగ్ బాస్ సీజన్ 9 విజేత, భారతదేశ సైనికుడు కళ్యాణ్ పడాల తాను చదువుకున్న విద్యా సంస్థను సందర్శించడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, తన ఎదుగుదలలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ పాత్రను ఆయన కొనియాడారు.

**ఘన స్వాగతం.. డప్పుల మోత**

బిగ్ బాస్ ట్రోఫీతో విచ్చేసిన కళ్యాణ్ పడాలకు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్యామ్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఇన్‌స్టిట్యూట్ ఆవరణలోకి ప్రవేశించగానే డప్పుల మోతలు, బాణాసంచా పేలుళ్లు, పూల వర్షం మధ్య విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జై కళ్యాణ్ అంటూ విద్యార్థుల నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

**స్టేజ్ పై ట్రోఫీతో సందడి**



అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కళ్యాణ్ పడాల తన బిగ్ బాస్ విజేత ట్రోఫీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిగా నేను నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదలే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నప్పుడు కూడా నా గత పోరాటం, ఇక్కడ నేర్చుకున్న పాఠాలు నాకు ధైర్యాన్ని ఇచ్చాయి" అని భావోద్వేగంతో వివరించారు. ఈ గెలుపు తనది మాత్రమే కాదని, తనను ఆదరించిన అభిమానులది మరియు తన గురువులది అని పేర్కొన్నారు.

**హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు**

తమ ఇన్‌స్టిట్యూట్ మాజీ విద్యార్థి ఇంత పెద్ద విజయాన్ని సాధించడంతో విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్టేజ్ ముందు విద్యార్థులు కోలాహలంగా డాన్సులు చేస్తూ, కేరింతలతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కళ్యాణ్ కూడా విద్యార్థులతో కలిసి స్టెప్పులేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

**డైరెక్టర్ శ్యామ్ హర్షం**

డైరెక్టర్ శ్యామ్ మాట్లాడుతూ.. "మా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిగా కళ్యాణ్ ఎంతో అంకితభావంతో ఉండేవారు. నేడు జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుని విన్నర్‌గా తిరిగి రావడం మా అందరికీ గర్వకారణం. యువతకు ఆయనొక స్ఫూర్తి" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు, సిబ్బంది మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభువైన ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించు కొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమ ణులందరికీ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జగన్నాథపురంలోని చర్చి స్క్వేర్ సెంటర్ వద్ద గల సెంటినరీ ఆంధ్ర బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సిహెచ్.యేసుదాసు ఎమ్మెల్యే కొండబాబుకు ఘన



స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, కరుణ, సహనాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజహితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండబాబు చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వి. సుధారాణి, కోశాధికారి డి.వి. రమణ, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సలహాదారులు ఎ. శామ్యూల్, కె. సుభద్రతో పాటు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా వీరబ్రహ్మం

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన అమలాపురం టీడీపీ పార్లమెంట్ కమిటీలో కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామానికి చెందిన వనుం వీరబ్రహ్మం స్థానం దక్కించుకున్నారు. అమలాపురం టీడీపీ పార్లమెంట్ కమిటీ ఆఫీషియల్ స్పోక్ పర్సన్(అధికార ప్రతినిధి)గా బ్రహ్మం ఎంపికయ్యారు. ఈసందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ తనని పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికీ, వాసంశెట్టి సత్యం గారికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కాజులూరు మండల టీడీపీ, కూటమి నాయకులు వీరబ్రహ్మాన్ని అభినందించారు.

# అటల్ రాజనీతిజ్ఞుడు సుపరిపాలనాదక్షుడు

## అటల్ బీహారి వాజపాయ్ 101వ జయంతి వేడుకలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపాయిని రాజనీతిజ్ఞుడు సుపరిపాలనా దక్షుడు, రాజకీయ దురందరుడు, అజాత శత్రువని ప్రశంసిస్తూ, దేశానికి ఆయన చేసిన సేవలను భారతీయ జనతా పార్టీ (భా.జ.పా) కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షుడు కొల్లా శ్రీనివాస్, ప్రత్తిపాడు నియోజకవర్గ పూర్వ సమన్వయకర్త గంటా బాలుదొర, సీనియర్ నాయకుడు శింగిలిదేవి సత్తిరాజు కొనియాడారు. అటల్ జీ 101 వ జయంతోత్సవం, భారత సుపరిపాలన దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు పార్టీ కార్యాలయం, ఏలేశ్వరం మండలం సిరిపురం స్థానిక కళ్యాణ మండపంలోనూ వాజ్ పాయ్ జయంతి, భారత సుపరిపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత అటల్ జీ చిత్ర పటాలకు పూల మాలలను వేసి ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురు నేతలూ సభల్లో ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులను నాలుగు వరుసల రోడ్లుగా



విస్తరిస్తూ నిర్మాణం, పనికి ఆహార పథకం, సర్వశిక్షా అభియాన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, అంత్యోదయ అన్న యోజన వంటి అనేక పథకాలను సృష్టి కర్త, రాజనీతిజ్ఞుడు, సుపరిపాలన దక్షుడు వాజ్ పాయ్ అని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు ప్రజా నాయకుడిగా ఉండి 10 సార్లు పార్లమెంటుకి, రెండు సార్లు రాజ్య సభకు ఎన్నికైన ప్రజాస్వామ్య ప్రియుడు వాజ్ పాయ్, ఆయన చేసిన సంస్కరణలు, ఆయన ప్రజా జీవితం నేటికీ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనా పథకంలో గ్రామాల మధ్యనున్న పుంతలను రహదార్లుగా ఏర్పాటు చేసారని, ప్రధానమంత్రి సుజల దారా సురక్షిత మంచినీటి పథకంతో గ్రామాల్లో తాగు నీటి ట్యాంకులు నిర్మించారని, ప్రజలకు టెలిఫోన్ సౌకర్యం ఉండాలని ఒక రూపాయి రుసుముతో ల్యాండ్ లైన్ సౌకర్యం కల్పించారని, పనికి ఆహార పథకం ద్వారా ఆహార భద్రత కల్పించారని, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత న్యాయం కల్పించాలనే సంకల్పంతో ప్రధానమంత్రిగా దేశాన్ని పరిపాలించారని, పొక్రాన్ అణు పరీక్షలు జరిపించారని కొనియాడారు. ఆయన కలలుకన్న భారతదేశ అభివృద్ధికి పాటుపడిన పరిపాలనా దక్షుడని, ఆయన నాలుగు లైన్ల రహదారులను నిర్మించి స్వర్ణచతుర్భుజి రహదారిగా నామకరణం చేస్తే, దానిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పేరును లేకుండా మార్పు చేసిందని వక్తలు గుర్తు చేసారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లపు సూర్య నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కందా వీరస్వామి, కాకినాడ జిల్లా కిసాన్ సంఘ్ అధ్యక్షులు రాసంశెట్టి రాజా, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిం వెంకట రమణ, రెడ్డి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి వరలక్ష్మి, రౌతులపూడి ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదగిరి వెంకటరమణ, ఒమ్మంగి పిఏసిఎస్ సభ్యులు రామకృష్ణ యాదవ్, ఏలేశ్వరం పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కూసి విజయథామస్, బొమ్మిడి లోవరాజు, మదినే బాబ్జీ, బండారు సూరిబాబు, దేవర రామకృష్ణ యాదవ్, తటవర్తి విజయ రామన్నదొర, కంత కాశీ విశ్వనాథ్, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో తాటాకిల్లు దగ్ధం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరం గ్రామంలోని ఓ గుడిసె విద్యుత్ఘాతంతో పూర్తిగా కాలిపోయింది. మిరియాల గన్నెమ్మకు చెందిన ఈ పూరిల్లు బుధవారం రాత్రి 1 గంట సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంతో నిద్రలో ఉన్న ఆ కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. ఇంట్లోని నగదు, నిత్యావసర సరకులు, బట్టలు, ఇతర సామాగ్రి కాలి బూడిద అయ్యింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. ఈ సంఘటన తెలుసుకుని మాజీ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలివెల వీరబ్బాయి, దళిత నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి జరిగిన ప్రమాద సంఘటన గురుంచి తెలుసుకుని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చి, ధైర్యంగా ఉండమని చెప్పి ఆ కుటుంబానికి రూ. 5000 లు ఆర్థిక సాయంగా అందించారు. సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.



### అలయన్స్ ఆధ్వర్యంలో

# ఘనంగా వాజ్‌పేయి జయంతి

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి (సుపరిపాలన దినోత్సవం) పురస్కరించుకుని గురువారం కాకినాడ శరవణ్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మూడు లైట్ల జంక్షన్ వద్ద ఉన్న వాజ్‌పేయి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సధనాని నేతృత్వంలో క్లబ్ ప్రతినిధులు హాజరయ్యారు. క్లబ్ ప్రెసిడెంట్ యాళ్ళ రత్నరావు, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డిలు వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




క్లబ్ ప్రెసిడెంట్ యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ధీశాలి అటల్ అని ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు. మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తని ఆయన చూపిన సేవా మార్గంలో అలయన్స్ క్లబ్ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. క్లబ్ వ్యవస్థాపకుడు దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ అటల్ ఆశయాలను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఆయన స్ఫూర్తితో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ యాదవిల్లి, సెక్రటరీ ధూళిపూడి రామకృష్ణ, ట్రెజరర్ దామిశెట్టి శ్రీనివాసరావు, డిఎల్ శాస్త్రి తదితరులు వాజ్‌పేయి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపాదించిన సేవ, ఐక్యత విలువలను కొనసాగిస్తామని సభ్యులు ప్రతిజ్ఞ చేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# కాకినాడలో నటి మీనాక్షి చౌదరి సందడి

## లక్కీ సిగ్నేచర్ మాల్ ప్రారంభం

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో సంక్రాంతి వస్తున్నాం సినిమాలో విక్టరీ వెంకటేష్ సరసన నటించిన నటి మీనాక్షి చౌదరి సందడి చేశారు. గురువారం మెయిన్ రోడ్లో లక్కీ సిగ్నేచర్ ఫ్యామిలీ షో రూంను ఆమె ప్రారంభించి హాజరైన ప్రేక్షకులను తన అభివాదాలు ముద్దు ముద్దు మాటలతో ఆనందపరిచారు. పూర్తి మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ షోరూంలో అందరి



శుభాశీస్సులు అందించాలని మీనాక్షి కోరారు సూచించారు మహిళల కోసం చీరలు, గాగ్రాలు, లెహంగాలు, ఎన్నో రకాలను అందుబాటు ధరలో అందిస్తోందన్నారు. నటి మీనాక్షి ని చూసేందుకు హాజరైన ప్రేక్షక జనం ఎగబడ్డారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. లక్కీ షో రూంను ఆమె తిరిగి రకరకాల చీరలను తిలకించగా వాటి వివరాలను సిబ్బంది మీనాక్షికి తెలియజేశారు.

### పిఠాపురం నియోజకవర్గంలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జనసేన నాయకులు**

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరఫున పేదలకు చీరలు, దుపట్లు పంపిణీ**



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించు కుని క్రైస్తవ ధర్మాన్ని అనుసరించేవారు ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పిఠాపురం పట్టణంలో 120 ఏళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర బాపిస్ట్ చర్చి, మాదాపురం దగ్గర ద సేవియర్ చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో జనసేన నాయకులు పాల్గొన్నారు. పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి, మాజీ శాసనసభ్యులు శ్రీ పెండెం దొరబాబు, శ్రీ ఓదూరి కిషోర్ పాల్గొని ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం పేదలకు, వృద్ధులకు దుపట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ... "ఏసు క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలి. గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్ని మతాల విశ్వాసాలను సమ భావంతో గౌరవించాలని మాకు తెలియచెప్పారు. క్రిస్టియన్ సోదరుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంద"ని తెలిపారు.

### టిడిపి నేత పల్లంరాజుని

# సత్కరించిన బిజెపి నేతలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లం రాజుని గురువారం భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు యళ్ళ దొరబాబు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్‌వి నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకటసుబ్బారావు ,వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ సిస్ట కుటుంబరావు, చిలకమర్రి కస్తూరి, చిలకమర్రి సాగర్, కట్ట నారాయణమూర్తి, నల్ల సత్తిబాబు, అడపా శ్రీను, కట్ట జనార్ధన్, సుంకర సాయి, అరిగిరి తేజ, పేరాభక్తుల సుబ్బారావు, గోను మడతల కనకరాజు, గుమ్మల రెడ్డి నాయుడు, కర్రి తాతారావు, ఎర్రబెల్లి పాండురంగారావు, తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# పోటీ పరీక్షల్లో శ్యామ్ అగ్రగామిగా నిలవాలి

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని విభాగాల్లో కాకి నాడకు చెందిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ అగ్రగా మిగా నిలవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ ఏడాది వివిధ పరీక్షల్లో గణనీయమైన ఫలి



తాలు సాధించిందని అదే తరహాలో శ్యామ్ ఖ్యాతి జాతీయ స్థాయికి చేరాలని ఎంపీ తంగెళ్ల అన్నారు. గురువారం శ్యామ్ ఇన్నిట్యూట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజికల్ గ్రౌండ్ను ఎంపీ తంగెళ్లతో పాటుగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల ట్రైనింగ్ విభాగాలను పరిశీలించారు. శ్యామ్ ఇన్నిట్యూట్ దినదినాభివృద్ధి చెందాలని తంగెళ్ల, రాజశేఖర్, నానాజీలు కోరారు. శ్యామ్ సంస్థలో విద్యార్థులను ప్రతిభావంతులుగాను, ఉన్నత ఉద్యోగ అవకాశాల్లో తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ శ్యామ్ అతని బృందాన్ని కాకినాడ జిల్లా పోలీస్ అదనపు ఎస్పి ఎ.శ్రీనివాసరావు అభినందించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శుక్రవారం, 26 డిసెంబర్ 2025
www.viswamvoice.com





# మత విద్వేషాలు లేని సమ సమాజం కోసం కృషి చేద్దాం..

**దహించు అగ్ని మినిస్ట్రీస్‌లో క్రిస్మస్ సంబరాలు - మతాలు మనిషికి చూపిన మార్గాలు - ముఖ్య అతిథులుగా ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు**
**నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (జెనీవా) ఇండియాకు వైస్ ప్రెసిడెంట్‌గా బిషప్ డాక్టర్ థామస్ నియామకం - రూ.15 లక్షల విలువగల దుస్తులు పేదలకు పంపిణీ**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మత విద్వేషాలు లేని సమ సమాజం కోసం అందరూ కృషి చేయాలని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ థామస్ క్రిస్మస్ సువార్త సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ తాను మిషనరీ స్కూల్లోని చదువుకున్నానని అన్నారు. చిన్నతనంలో తన తండ్రి గారు ఎన్టీ రామారావు కుల మతాలు అతీతంగా మనమందరం మానవత్వం కలిగిన మనుషులు వలె జీవించాలని బోధించారని తెలిపారు. అందరినీ ప్రేమతో చూడడం ఏ మతంలో ఉన్న ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని సూచించారు. మతాలు మనుషులకు మార్గాలని సన్మార్గంలో జీవించడం ద్వారానే దైవ చింతనతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతి ఏడాది తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ ను క్వారీ సెంటర్లో నిర్వహిస్తామని ఈ వేడుకలకు 5 వేల మంది హాజరవుతారని తెలిపారు. ఈ ఏడాది ప్రధాన సువార్త సందేశం ఎవరి ద్వారా ఇప్పించాలని ఆలోచనలో ఉన్న సమయంలో బిషప్ డాక్టర్ థామస్ మెసేజ్ అందించేందుకు ఎంపిక చేశామని అన్నారు. ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం దేవుడు ఇచ్చిన వరమని, అది బిషప్ డాక్టర్ థామస్ కు సొంతమని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన మార్గం ప్రేమ, దయ,జాలి ఎదుటివారికి సహకారం అందించడం ద్వారా అందరూ నడవాలని పిలుపు ఇచ్చారు. దహించు అగ్ని వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ థామస్ మాట్లాడుతూ రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మంచి వ్యక్తిత్వం కలవారిని అన్నారు. ఆయన తనకు దేవుడిచ్చిన సహోదరుడని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ దేవుడి చూపిన మార్గంలో ఆయన పయనిస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దహించు అగ్ని వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ థామస్ కు జెనీవా దేశం ఇచ్చిన నేషనల్ హ్యూమం రైట్స్ కమిషన్ వారు ఇండియా దేశానికి వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ ఇచ్చిన నియమాకా పత్రాన్ని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతుల మీదుగా అందుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా రూ 15 లక్షల విలువగల, 400 మంది పేదప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ క్రిస్మస్ వేడుకలలో షీబా థామస్, కేథరిన్ జాయ్ సీ,కరిష్మా ప్రైజీ, థొనియల్, రవి , సంఘ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని

## ప్రతి ఒక్కరు గౌరవించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**
**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మధు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ దేశాలలో అన్ని పండగలు జరుపుకునే రోజు డిసెంబర్ 25 క్రిస్టమస్ వేడుక అని నేటి పరిస్థితులలో ప్రతి ఒక్కరు మత సామరస్యానికి కట్టుబడి ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు క్రిస్టమస్ వేడుకల్లో మధు మాట్లాడుతూ ఆనాడు అనేక సమస్యల పై ఆనాడు చక్రవర్తులపై ఏసుక్రీస్తు పోరాటం చేశారని ప్రజలకు శాంతి సందేశం ఇచ్చారని ఆయన అన్నారు నేటి పరిస్థితులలో పాలకులు ప్రజల్ని అశాంతి ని రెచ్చకొడుతున్నారని మండిపడ్డారు దేవుడు లో ఇరుగు పొరుగు వుండదని ఎవరి నమ్మకం వారిది అని ఆయన అన్నారు భారత దేశం లౌకిక రాజ్యంగా వుందని ఈ భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు కలిగిన దేశం అని ఆయన అన్నారు ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యం కోసం మీరందరూ కలిసికట్టుగా సిపిఐతో కలిసి నడవాలని మధు కోరారు.

## చింద్రం కుటుంబానికి బొడ్డు పరామర్శ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన చింద్రం రాము ఇల్లు ఇటీవల అగ్నికి ఆహుతయింది. గురువారం రాజమహేంద్రవరం రుడా చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి చింద్రం రాము కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సహాయం త్వరగా వచ్చేటట్లు చూస్తానని, ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తనకాల నాగేశ్వరరావు, అడపా వీరబాబు, దిడ్డి మాధవరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మనందరం ప్రతి ఒక్కరి యందు

## ప్రేమ, క్షమాగుణం కలిగి ఉండాలి

**మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల**




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరి యందు ప్రేమ దయ క్షమాగుణం కలిగి ఉండాలన ఏసుక్రీస్తు మాటలను ఆచరించాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని మధురపూడి గ్రామంలో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు క్రైస్తవ మహిళలకు ఉచితంగా పట్టుచీరలు పంపిణీ చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందరరేగా కంబాల మాట్లాడుతూ కులమతా,రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు నిరంతరం విద్య, వైద్య,ఆధ్యాత్మికసేవలు నిర్వహిస్తున్నానన్నారు. మనమందరం మనుషులమని, తర్వాతే కులమతాలని ఏర్పడ్డాయన్న విషయం గుర్తించి, ప్రతి ఒక్కరు సోదరీ,సోదర భావంతో కలిసి అన్ని పండుగలు అందరూ చేసుకోవాలన్నారు. క్రీస్తు బోధించినట్లు మనందరం, ప్రతి ఒక్కరి యందు ప్రేమ, క్షమాగుణం కలిగి ఉన్నప్పుడే, ఆయన కృపకు పాత్రులు కాగలమన్నారు. అనంతరం గ్రామస్తులు ఆధ్వర్యంలో కంబాలకు పూలమాలలు వేసి సాల్వో ఘనంగా సత్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, క్రైస్తవ మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్లమెంట్ కమిటీలో

## ఏడుగురికి స్థానం కల్పించడం శుభపరిణామం

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమర్థులకు రాజమండ్రి పార్లమెంట్ కమిటీలో పదవులు దక్కాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కమిటిలో ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాశీ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొయ్యల రమణ, బుడ్డిగ వెంకట రమణి, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, కార్యదర్శులుగా నియమితులైన జవ్వాది విజయలక్ష్మి, బంగారు నాగేశ్వరరావులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ కమిటీలో ఏడుగురికి స్థానం కల్పించడం శుభపరిణామం అని అన్నారు. పార్టీకి మంచి సేవ చేసే అవకాశం ఈ కమిటీ సభ్యులకు వచ్చిందని, వారిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో బూత్ లెవెల్ నుంచి అన్ని కమిటీలను వేయడం జరిగిందన్నారు. సీనియర్, యువత, మహిళలకు స్థానం కల్పించడం ఈ జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా చాలా బలమైన పార్టీ అని అన్నారు. అధినాయకత్వం సమర్థులను గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ పదవుల్లో తప్పని సరిగా సామాజిక న్యాయం పాటించడం జరుగుతోందని అన్నారు. పార్లమెంట్ కమిటీలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని సభ్యులకు స్థానం కల్పించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనందరి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారు

**క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు - నగరంలోని పలు చర్చుల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** యేసుక్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు పలికారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని సుబ్బారావు నగర్, చర్చిపేట,ఏవీ అప్పారావు నగర్, లాలా చెరువు, అన్నపూర్ణమ్మపేట, బుచ్చియ్యనరగ్ తదితర ప్రాంతాల్లోని చర్చుల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని... ఆయన మనకు చూపిన దయ, ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుకుందామన్నారు. ఈ పవిత్రమైన సమయంలో, మనం ఒకరికొకరం సహాయం చేసుకుంటూ, ప్రేమను పంచుకుందామని పిలుపునిచ్చారు. క్రిస్మస్ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు... అది ప్రేమ, శాంతి మరియు ఆశలకు ప్రతీక అని అన్నారు. ఈ రోజు, మనం యేసుక్రీస్తు జననాన్ని జరుపుకుంటామని... ఆయన మనకు శాంతిని, ప్రేమను, కరుణను చూపించారన్నారు. దైవ జనులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అండగా ఉండి పరిష్కరిస్తామన్నారు. మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం మరియు సమృద్ధి ఉండాలని కోరుకుంటున్నానని, అందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మరోసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో

## క్రిస్మస్ వేడుకలు

**క్రీస్తు మార్గంలో ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమం ముందు రంగవల్లులతో అలంకరించి వృద్ధులకు మిఠాయిలు, పండ్లు బహుకరించారు. వృద్ధులతో కలిపి నిర్వాహకులు రాంబాబు కేక్ కట్ చేసి వృద్ధులకు అందించారు. అందరూ క్రీస్తు మార్గంలో ప్రశాంత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.జీసస్ క్రైస్ట్ వృద్ధులు అనాధలు, ఒంటరి జీవులకు, వికలాంగులకు సేవలందించాలని బోధించారని సమాజంలో అన్ని మతాల సారాంశం ఒక్కటే అనే భావన అందరూ కలిగి ఉండాలని రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ సిబ్బంది మీరాకుమారి, సింధు, దివ్య, హరి కృష్ణ, ఎర్ని బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా క్రిస్మస్ వేడుకలు



**ఎటపాక, విశ్వ వాయిస్ న్యూస్ :** ఎటపాక మండలం వినాయక పురం గౌరీ దేవిపేట, నెల్లిపాక, మెడువాయి, గన్నవరం, కృష్ణవరం, నల్ల కుంట, నందిగామ, కన్నాయిగుడెం, కాపు గొంపల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. వినాయక పురం క్రీస్తు మందిరం చర్చి పాస్టర్ రెవ. పాత్రాజ్ ఆధ్వర్యంలో క్రీస్తూ బోదనలు చేపట్టారు. గౌరీదేవిపెట ఏసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఆట పాటలతో అలరించారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి

**త్వరలో తగు నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ..**
**సిఎం చంద్రబాబును కలిసిన పీఎంపీ, ఆర్ఎంపీ నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పీఎంపీ ఆర్ఎంపీ జాయింట్ ఏక్షన్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ ఆధ్వర్యంలో బుధవారం అమరావతి ముఖ్యమంత్రి కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల గుర్తింపు వినతిపత్రం అందజేశారు. పీఎంపీ అసోసియేషన్ ద్వారా ఏర్పాటు చేసిన అవయవదానం అవగాహన పోస్టర్‌ను, కరపత్రాలును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్య తమ దృష్టిలో ఉందని త్వరలో తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ జేఏసీ చైర్మెన్ కేజీ గోవిందరెడ్డి,న్యాయ సలహాదారు డాక్టర్ ఎన్ఎల్ రావు, రాజకీయ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు టి.రాజా సిద్ధార్థ, వీబీటీ రాజు, జీఎస్ ప్రసాద్, కంబాల బాబూరావు,యామర్తి నాగేశ్వరరావు, కరెళ్ళ గణపతి, ఎమ్ ఎన్ రాజు, ఉమాశంకర్,సీఎస్ కుమార్, బళ్ళా శ్రీనివాసరావు, ఎన్.సుగుణేశ్వరి, వి.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ ఆలయాల్లో క్రిస్మస్ ప్రార్థనల్లో మార్గాని భరత్

**క్రిస్మస్ ప్రార్థన ఆశీర్వాదం అందుకున్న భరత్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా రాజమండ్రి సిటీ మరియు రాష్ట్ర ప్రజలకు మార్గాని భరత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం వంటి విలువలను జీసస్ బోధించారని చెప్పారు. ఈ సందర్భంగా, సిటీ లోని పలు చర్చిలలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భరత్ రామ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. సిటీలోని సెయింట్ పీటర్స్ చర్చ్, బైబిల్ మిషన్, హోలీ ట్రినిటీ చర్చ్, మరనాత చర్చ్, హోసన్నా లాలచెరువు,జాన్ వెస్లీ చర్చ్ క్వారీ సెంటర్, ప్రతాప్ సిన్హా చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు దాసి వెంకటరావు, ముప్పన ప్రభాకర్, మదీనా భాషా, నల్ల శ్రీను,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA

# 14ఏళ్లకే హీరోయిన్ అయ్యాను..

### వాళ్ళకి బోల్డ్‌గా కనిపించాలి.. రాశి చెప్పిన షాకింగ్ విషయాలు



చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది రాశి. మమతల కోవెల, రావు గారి ఇల్లు, పల్నాటి పౌరుషం, బాలగోపాలుడు, ఆదిత్య 369 లాంటి సూపర్ హిట్ సినిమాల్లో బాల నటిగా యాక్ట్ చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళ సినిమాల్లోనూ చైల్డ్ ఆర్టిస్టుగా యాక్ట్ చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. టాలీవుడ్‌లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్ గా రాణించిన వారిలో రాశి ఒకరు. హీరోయిన్ గా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా మెప్పించారు రాశి. ఒకప్పుడు హీరోయిన్‌గా రాణించిన రాశి.. ఇప్పుడు అమ్మ, అత్తా, వదిన పాత్రల్లో నటిస్తూ అలరించారు. అలాగే పలు సీరియల్స్ లోనూ నటిస్తున్నారు. కాగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాశి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తమిళ, తెలుగు చిత్రసీమలలోని తన విభిన్న అనుభవాలను, అలాగే తన పేరు మార్పు వెనుక ఉన్న ఆసక్తికరమైన కారణాలను పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. 11 నుంచి 14 ఏళ్ల మధ్య అమ్మాయిలకు ఏ పాత్రలు చేయాలనే గందరగోళం ఉంటుందని, సిస్టర్ పాత్రలు, సెకండ్ హీరోయిన్ లేదా ఫ్రెండ్ పాత్రల్లోకి ఎంటర్ అయితే అవే కొనసాగుతాయని రాశి అన్నారు. అందుకే, ఆ సమయంలో తన తల్లి ఆమెను నేరుగా హీరోయిన్ ఆఫర్ వచ్చేవరకు వేచి చూడమని సలహా ఇచ్చారని పేర్కొన్నారు. తన స్క్రీన్ ప్రెజెన్స్ పట్ల అదృష్టంగా భావించిన రాశి, 14 ఏళ్ల వయస్సులోనే తమిళంలో ప్రియం సినిమాలో అరుణ్ విజయ్ సరసన తొలి అవకాశం దక్కించుకున్నారు. ఈ సినిమా అనూహ్యంగా మ్యూజికల్ హిట్‌గా నిలిచి, రాశికి తమిళంలో గ్లామరస్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చింది. ఆ సమయంలో బొంబాయి ప్రియుడు రంభ తరహాలో ఆమెకు విజయవంతమైన గ్లామర్ ఇమేజ్ లభించిందని గుర్తుచేసుకున్నారు. అనంతరం విజయ్, అజిత్, ప్రభు, విజయకాంత్, సత్యరాజ్ వంటి అగ్రనటులతో కలిసి వరుసగా తమిళ సినిమాలు చేశారు. ఈ ప్రయాణంలోనే భీమినేని శ్రీనివాసరావు దర్శకత్వంలో శుభాకాంక్షలు సినిమా ఆఫర్ వచ్చింది. భీమినేని శ్రీనివాసరావుకు తమిళ సినిమా ప్రివ్యూ చూసిన తర్వాత, శుభాకాంక్షలులో నందిని పాత్రకు ఎంపిక చేశారు. తమిళ చిత్రసీమలో తన ఇమేజ్ బోల్డ్‌గా ఉండేదని, అది తన తొలి సినిమా పాత్రల ద్వారా ఏర్పడిందని రాశి తెలిపారు. కానీ తెలుగు చిత్రసీమలోకి వచ్చిన తర్వాత శుభాకాంక్షలు, పెళ్లి పందిరి, గోకులంలో సీత వంటి చిత్రాలతో సంప్రదాయ దుస్తులలో నటించే అవకాశాలు వచ్చాయని తెలిపారు. చీరలు, సల్వార్ కమీజ్‌లు, హాఫ్ సారీలు ధరించడానికి ఇష్టపడే రాశి, తెలుగులో లభించిన పాత్రలలో ఎంతో సౌకర్యంగా ఉంటుందని భావించారట. తెలుగు ప్రేక్షకులు ఆమెను ఒక చెల్లిగా, ఇంట్లో అమ్మాయిగా, అక్కగా, స్నేహితురాలిగా సొంతం చేసుకున్నారని. బయట కలిసినప్పుడు పెద్దలు తన బుగ్గలు పట్టి తల్లి బాగున్నావా.. అని ఆప్యాయంగా పలకరించడం తనకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని ఇస్తుందని రాశి పంచుకున్నారు. ఇది తన వ్యక్తిత్వానికి, తాను ధరించే దుస్తులకు దగ్గరైన ఇమేజ్ కావడంతో తెలుగులోనే ఎక్కువ దృష్టి సారించాలని నిర్ణయించుకున్నట్లు రాశి చెప్పుకొచ్చారు.



# నా గ్లోయింగ్ స్కిన్ సీక్రెట్ అదే..

### రోజూ కచ్చితంగా ఆ వనిచేస్తాను.. నోరా ఫతేహి..

బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక క్రేజ్ ఉన్న హీరోయిన్లలో నోరా ఫతేహి ఒకరు. నటిగా సినీరంగంలోకి అడుగుపెట్టిన తొలినాళ్లల్లో ఎన్నో కష్టాలు ఎదుర్కోంది. తినడానికి తిండి లేకుండా.. అవకాశాల పేరుతో వచ్చే వేధింపులను సైతం భరించినట్లు ఇదివరకు చాలా ఇంటర్వ్యూలలో వెల్లడించింది. అలాగే తన గ్లోయింగ్ సీక్రెట్స్ సైతం రివీల్ చేసింది. బీటౌన్ ఇండస్ట్రీలోని అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో నోరా ఫతేహి ఒకరు. ఆమె ప్రముఖ డ్యాన్సర్. కథానాయిక కంటే ఎక్కువగా స్పెషల్ పాటలతోనే ఫేమస్ అయ్యింది. తాజాగా ఈ అమ్మడు తన అందం, కాంతివంతమైన చర్మం వెనుక ఉన్న సీక్రెట్స్ వెల్లడించింది. గతంలో ఆమె కపిల్ శర్మ షోలో పాల్గొని.. తన స్కిన్, ఫిట్నెస్ సీక్రెట్స్ బయటపెట్టింది.

ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. అందులో తన స్కిన్ అంత గ్లో కావడానికి ఏం తింటారు ? మీ రోటిన్ ఏంటీ ? అనే విషయాలు పంచుకుంది. తనకు మంచి రొటీన్ ఉందని.. పాస్తా అన్నం, పప్పు, రోటీ, ఊడికించిన బంగాళాదుంపలు మాత్రమే తీసుకుంటానని తెలిపింది. తనకు కారు లేదని ఆటో రిక్షాలోనే ప్రయాణిస్తాని అన్నారు. తన అద్భుతమైన డ్యాన్సు స్టెప్పులతో ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. స్పెషల్ పాటలతో ఇండస్ట్రీలో తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. కేవలం డ్యాన్సర్ గానే కాకుండా బాట్లా హౌస్, స్ట్రీట్ డ్యాన్సర్ 3డీ, మడ్ గావ్ ఎక్స్ ప్రెస్ వంటి చిత్రాలతో నటించి తనకంటూ మంచి స్థానం సంపాదించుకున్నారు. ఇప్పుడు ఈ అమ్మడు అటు సినిమాలతోపాటు ఇటు డ్యాన్స్ రియాల్టీ షోలకు జడ్జిగానూ వ్యవహరిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోషూట్లతో సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు బ్యూటీఫుల్ ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి.

# గత 50 ఏళ్లలో ఇలాంటి సినిమా రాలేదు..

### ఆ స్టార్ హీరో మూవీపై ఆర్జీవీ ప్రశంసల వర్షం



టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇప్పుడు సినిమాలేవీ చేయడం లేదు. కానీ తన కామెంట్స్, సోషల్ మీడియా పోస్టులతో తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. తాజాగా ఓ స్టార్ హీరో సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు ఆర్జీవీ. గత 50 ఏళ్లలో ఇలాంటి మూవీ.. సినిమాలు చేయకున్నా సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటున్నాడు సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. సినిమా ఇండస్ట్రీలో జరుగుతోన్న సంఘటనలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నాడు. అలాగే కొత్తగా రిలీజవుతోన్న సినిమాలు, వెబ్ సిరీస్ లపై రివ్యూలు కూడా ఇస్తున్నాడు. తాజాగా ఓ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు రామ్ గోపాల్ వర్మ. గత 50 ఏళ్లలో ఇంతగా చర్చించుకున్న సినిమా మరొకటి లేదని, ఈ మూవీని చూస్తుంటే ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న పాన్ ఇండియా సినిమాల పరిస్థితి ఏంటో తలచుకుంటేనే భయమేస్తోందంటూ ట్వీట్ పెట్టాడు. 'మనం ఎవరి ఇంటికైనా వెళ్లినప్పుడు.. అక్కడ ఒక కుక్క మనల్నే చూస్తూ ఉంటే ఎలా ఉంటుంది? ఇంటి యజమాని అది 'ఏం చేయదులే' అని చెప్పినా.. మనకు మనసులో భయం వేస్తూనే ఉంటుంది కదా? ఇప్పుడు ఈ సినిమా కూడా అలాంటిదే. ప్రతి ప్రొడక్షన్ ఆఫీసులోనూ ఈ సినిమా అనే కుక్క అదృశ్యంగా తిరుగుతూ భయపెడుతోంది. దాని పేరు ఎత్తడానికి కూడా వాళ్లు ఇష్టపడటం లేదు. ఇప్పటిదాకా గ్రాఫిక్స్, భారీ సెట్లు, ఐటమ్ సాంగ్స్, స్టార్ హీరోల భజన.. ఇదే టెంప్లేట్‌తో సినిమాలు తీస్తున్న వారికి ఈ మూవీ ఒక హారర్ సినిమా లాంటిది. దీనిని చూశాక ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న పాన్ ఇండియా సినిమాల పరిస్థితి ఏంటో తలచుకుంటేనే భయమేస్తోంది. ఈ స్టాండర్డ్స్ అందుకోలేక మిగతా వాళ్లు అసూయతో, భయంతో సైలెంట్‌గా ఉన్నారు. గత 50 ఏళ్లలో ఇంతగా చర్చించుకున్న సినిమా మరొకటి లేదు' అని వర్మ రాసుకొచ్చాడు. ఇంతకీ ఆర్జీవీకి ఇంత బాగా నచ్చిన సినిమా ఏదనుకుంటున్నారా? రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన ధురందర్. ఇప్పటికే వెయ్యి కోట్లకు చేరువైన ఈ సినిమాపై మరోసారి ప్రశంసలు కురిపించాడీ సంచలన డైరెక్టర్.

క్రీడా వాయిస్

# ఇదేందిది బాసూ.!

### గిల్ పతనానికి రోహితే కారణమట.. ధోని ఫ్రెండ్ సంచలన వ్యాఖ్యలు



టీ20 ప్రపంచకప్ 2026 జట్టు నుంచి శుభ్‌మాన్ గిల్ వేటుపై రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ దూకుడైన ఆటతీరుకు గిల్ సరితూగలేకపోయాడని అతడు చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ లాంటి ఆటగాళ్లు దూకుడు ప్రదర్శిస్తారని.. గిల్ స్ట్రైక్ రేట్ అందుకు సరిపోలేదని అశ్విన్ అన్నాడు. అనుకున్నట్టే జరిగింది. టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ గిల్ వేటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. టీమిండియాలో రోహిత్ శర్మ ప్రవేశపెట్టిన దూకుడైన ఆటతీరు వల్లే గిల్ తన స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చిందని అశ్విన్ స్పష్టం చేశాడు. గత ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ పవర్‌ప్లేలో విధ్వంసకర బ్యాటింగ్‌ను పరిచయం చేశాడని, ప్రస్తుతం జట్టు మేనేజ్‌మెంట్ కూడా అదే దూకుడుతనాన్ని అనుసరిస్తోందని అశ్విన్ పేర్కొన్నాడు. టీమిండియా ఇప్పుడు పవర్‌ప్లే దశలోనే ప్రత్యర్థిపై పైచేయి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎటాకింగ్ గేమ్ ప్లాన్‌కు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లాంటి ఆటగాళ్లు సరిగ్గా సరిపోతారని అశ్విన్ చెప్పాడు. శుభ్‌మాన్ గిల్‌కు జట్టు మేనేజ్‌మెంట్, సెలక్టర్ల నుంచి పూర్తి మద్దతు లభించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో వేగంగా ఆడలేకపోయాడని అశ్విన్ గుర్తు చేశాడు. మరోవైపు, సంజూ శాంసన్ తనకిచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవడంలో సఫలమయ్యాడని అశ్విన్ తెలిపాడు. ఇద్దరి గణాంకాలను పరిశీలిస్తే, గిల్ స్ట్రైక్ రేట్ 147.77 ఉండగా, శాంసన్ స్ట్రైక్ రేట్ 147.31గా ఉంది. ఈ ఇద్దరి మధ్య స్ట్రైక్ రేట్‌లో పెద్ద తేడా లేకపోయినప్పటికీ, భారీ ఇన్నింగ్స్‌ల విషయంలో శాంసన్ పైచేయి సాధించాడని అశ్విన్ వెల్లడించాడు. గిల్ 36 మ్యాచ్‌ల్లో కేవలం ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు మాత్రమే చేయగా, సంజూ శాంసన్ దాదాపు సగం మ్యాచ్‌ల్లోనే మూడు సెంచరీలు బాదడం విశేషం అని అన్నాడు. ఇదిలా ఉండగా.. సౌతాఫ్రికా సిరీస్‌లో గిల్ గాయపడటం, ఆఖరి మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన సంజూ శాంసన్ మంచి ఇన్నింగ్స్ ఆడటం లాంటివి గిల్ పతనాన్ని శాసించాయని అశ్విన్ చెప్పాడు. వాస్తవానికి ఓపెనింగ్ స్లాట్‌కు గిల్ శైలి జట్టు కాంబినేషన్‌ను దెబ్బతీస్తోందని, అందువల్లే గిల్‌ను పక్కన పెట్టడం తనకు ఆశ్చర్యం కలిగించలేదని అశ్విన్ కుండబద్దలు కొట్టాడు. గిల్‌కు బ్యాకప్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేయడం సరైన నిర్ణయమని సమర్థించాడు. ఎందుకంటే కిషన్ కూడా దూకుడుగా ఆడగల సత్తా ఉన్న ఆటగాడని చెప్పుకొచ్చాడు.

# విరాట్ కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడేనా..

### చిన్ననాటి కోచ్ ఏమన్నాడంటే..?



సచిన్ టెండూల్కర్ తన 38వ ఏట 2011 ప్రపంచకప్ గెలిచినట్లుగా, విరాట్ కోహ్లీ కూడా 2027లో భారత్‌కు కప్పు అందించి తన కెరీర్‌ను ఘనంగా ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కోచ్ రాజ్ కుమార్ శర్మ ఇచ్చిన ఈ అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కోహ్లీ ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని నింపుతోంది. టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ భవిష్యత్తు గురించి గత కొంతకాలంగా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే టీ20లు, టెస్ట్ క్రికెట్‌కు (మే 2025లో) రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో, 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కనిపిస్తాడా? లేదా? అనే ప్రశ్నకు ఆయన చిన్ననాటి కోచ్ రాజ్ కుమార్ శర్మ సమాధానమిచ్చారు.

**విజయ్ హజారే ట్రోఫీలో సెంచరీ విధ్వంసం..**

దాదాపు 15 ఏళ్ల తర్వాత దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలోకి కోహ్లీ ఘనంగా పునరాగమనం చేశాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ 131 పరుగులతో అద్భుతమైన సెంచరీ బాదాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆయన చూపిన ఫిట్‌నెస్, పరుగుల దాహం చూస్తుంటే వయస్సు కేవలం అంకె మాత్రమేనని మరోసారి నిరూపితమైంది.

**కోచ్ రాజ్ కుమార్ శర్మ ఏమన్నారంటే?**

కోహ్లీ తాజా ప్రదర్శనపై రాజ్ కుమార్ శర్మ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "విరాట్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడినా, తన క్లాస్‌ను ఏమాత్రం తగ్గించలేదు. అతను 2027 ప్రపంచకప్ ఆడేందుకు 100 శాతం సిద్ధంగా ఉన్నాడు. భారత వన్డే జట్టులో అతనే అత్యంత నిలకడైన ఆటగాడు" అని ఆయన పేర్కొన్నారు. విరాట్ ఫిట్‌నెస్ పరంగా ప్రపంచంలోనే మేటి అని, అతనిలో ఇంకా పరుగుల ఆకలి తీరలేదని కోచ్ గుర్తు చేశారు. 2027 వరల్డ్ కప్ నాటికి విరాట్ వయస్సు 38 ఏళ్లు దాటినప్పటికీ, అతని బాడీ ఇంకా యువకుడిలాగే సహకరిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**వన్డేలపైనే పూర్తి ఫోకస్..**

రోహిత్ శర్మతో కలిసి విరాట్ ఇప్పటికే ఇతర ఫార్మాట్ల నుంచి తప్పుకోవడంతో, వారిద్దరి ఏకైక లక్ష్యం 2027 వన్డే ప్రపంచకప్ అని స్పష్టమవుతోంది. భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా ఇటీవల మాట్లాడుతూ.. రోహిత్, కోహ్లీలు ఫిట్‌గా ఉన్నంత కాలం జట్టుకు వారి అనుభవం ఎంతో అవసరమని, వారు ప్రపంచకప్‌లో ఆడాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. సచిన్ టెండూల్కర్ తన 38వ ఏట 2011 ప్రపంచకప్ గెలిచినట్లుగా, విరాట్ కోహ్లీ కూడా 2027లో భారత్‌కు కప్పు అందించి తన కెరీర్‌ను ఘనంగా ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కోచ్ రాజ్ కుమార్ శర్మ ఇచ్చిన ఈ అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కోహ్లీ ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని నింపుతోంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విశ్వ వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

# టీ20 వరల్డ్ కప్ నుంచి లార్డ్స్‌లో చారిత్రాత్మక టెస్ట్ వరకు.. భారత మహిళల క్రికెట్‌కు అగ్నిపరీక్షే..!

మొత్తానికి 2026 సంవత్సరం భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లే అవకాశం ఉంది. వరల్డ్ కప్ విజయం, లార్డ్స్‌లో అద్భుత ప్రదర్శన చేయగలిగితే, దేశంలో మహిళల క్రికెట్ క్రేజ్ మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. భారత పురుషుల క్రికెట్ జట్టు ఎంతటి ఆదరణ పొందుతుందో, ఇటీవల కాలంలో మహిళల క్రికెట్ జట్టు కూడా అదే స్థాయి గుర్తింపును సాధిస్తోంది. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఇతర ద్వైపాక్షిక సిరీస్‌లతో బిజీగా గడిపిన హర్మన్‌ప్రీత్ సేన, ఇప్పుడు 2026 క్యాలెండర్ ఇయర్ కోసం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. వచ్చే ఏడాది భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత కీలకమైనదిగా నిలవనుంది.

1. ఐసీసీ మహిళా టీ20 ప్రపంచకప్ 2026: 2026లో జరగనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌పై భారత్ కన్నేసింది. గత కొన్ని మెగా టోర్నీల్లో సెమీఫైనల్, ఫైనల్ వరకు వచ్చి తృటిలో చేజార్చుకున్న కప్పును, ఈసారి ఎలాగైనా ముద్దాడాలని అమ్మాయిలు పట్టుదలతో ఉన్నారు. ఇంగ్లాండ్ వేదికగా జరగనున్న ఈ టోర్నీలో భారత స్పిన్నర్లు, స్మృతి మంధాన, షఫాలీ వర్మ వంటి ఓపెనర్ల ప్రదర్శన కీలకం కానుంది.



2. లార్డ్స్‌లో చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్: క్రికెట్ పుట్టినిల్లు 'లార్డ్స్' మైదానంలో ఆడటం ఏ క్రికెటర్ కైనా ఒక కల. 2026లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌తో చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. లార్డ్స్ మైదానంలో భారత మహిళల జట్టు టెస్ట్ ఫార్మాట్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. ఇది కేవలం ఒక మ్యాచ్ మాత్రమే కాదు, మహిళల క్రికెట్ ఎదుగుదలకు ఒక నిదర్శనంగా నిలవనుంది.

3. ఆసియా క్రీడలు: జపాన్‌లో జరగనున్న 2026 ఆసియా క్రీడల్లో కూడా క్రికెట్ అంతర్భాగంగా ఉండబోతోంది. గత ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన భారత్, ఈసారి కూడా తమ ఆధిపత్యాన్ని చాటుకుని పతకాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఆసియా దేశాల మధ్య జరిగే ఈ పోటీలో పాకిస్థాన్, శ్రీలంకల నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురుకానుంది.

4. జట్టులో మార్పులు, సన్నద్ధత: 2026 నాటికి భారత జట్టులో సీనియర్లు, జూనియర్ల కలయిక మరింత పటిష్టం కానుంది. శ్రేయాంక పాటిల్, తిటాస్ సాధు వంటి యువ క్రీడాకారిణులు ఇప్పటికే తమ సత్తా చాటుతుండగా, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి అనుభవజ్ఞులు జట్టుకు వెన్నెముకగా మారారు. బీసీసీఐ కూడా మహిళల ఐపీఎల్ ద్వారా కొత్త ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి సిద్ధం చేస్తోంది. మొత్తానికి 2026 సంవత్సరం భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లే అవకాశం ఉంది. వరల్డ్ కప్ విజయం, లార్డ్స్‌లో అద్భుత ప్రదర్శన చేయగలిగితే, దేశంలో మహిళల క్రికెట్ క్రేజ్ మరింత పెరగడం ఖాయం.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com